నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com2 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ శుక్రవారం 10-1-2025 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No. HQ/SD/258/2024-2026 సంపుటి :31 సంచిక:120 పేజీలు:6 వెల: రూ.1/-

నేటి కందం- నేటికి అందం

రాజీనెరుగని విధమున
జేజగ పాలనము చేసి చిరునవ్వులతో
భ్రాజిత గుణుడగు పీ వీ
రాజీనామాను జేసె ప్రజలను గొలువన్ !!

(10-1-1973 ముఖ్యమంత్రి గా పీ వీ నరసింహా రావు రాజీనామా చేసిన రోజు)

-రాధశ్రీ
సెల్:9494481210

చురక

మంత్రులంతా జనంలో
మంచిదే మరి తిరిగితే
సంక్షేమం అమలు జరిగి
సమస్యలు ఇక తరిగితే
అందరకీ సహజమే
ఆరంభ శూరత్వం
ప్రభుత్వాలు ఏవైనా
పనిలోనే భీరుత్వం

-వేల్పుల నారాయణ
9440433475

ఆధ్యాత్మిక నగరంలో మృత్యు ఘోష

– అధికారులపై చంద్రబాబు ఆగ్రహం
–బాధ్యతలు సరిగా నిర్వహించలేదని ఫైర్
–ఈవో శ్యామలరావుపై అసహనం
–తొక్కిసలాట ప్రాంతాన్ని పరిశీలించిన సిఎం
–హాస్పిటల్ లో క్షతగాత్రులకు పరామర్శ
–మృతుల కుటుంబాలను ఓదార్చిన చంద్రబాబు
–ఘటనకు బాధ్యులైన ప్రతి ఒక్కరిపై చర్యలుంటాయని వార్నింగ్

తిరుపతి, జనవరి 9: గోవింద నామస్మరణతో మార్మోగాల్సిన ప్రాంతం భక్తుల ఆర్తనాదాలతో దద్దరిల్లింది. ఆ ఏడుకొండల వాడి సన్నిధిలో పెనువిషాదం చోటు చేసుకుంది. బైరాగిపట్టెడలో టీటీడీ ఎంజీఎం స్కూల్ ఆవరణలో ఏర్పాటు చేసిన టోకెన్ల జారీ కేంద్రం ఆరుగురి పాలిట మృత్యు ప్రాంగణమైంది. ఈ ఘటనలో ఆరుగురు భక్తులు మృతిచెందగా.. 48మంది అస్వస్థతకు గురయ్యారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు తిరుపతిలో నేడు పర్యటించారు..

ముందుగా తొక్కిసలాట జరిగిన బైరాగిపట్టెడ వద్ద ఘటనాస్థలాన్ని పరిశీలించి అధికారులతో మాట్లాడారు. ఘటనకు గల కారణాలు, ప్రభుత్వం తరపున బాధితులకు అందిస్తున్న సహాయ కార్యక్రమాల గురించి సీఎం అడిగి తెలుసుకున్నారు.

ఈసందర్భంగా తితిదే ఈవో శ్యామలరావు, జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఇతర అధికారులపై సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటన ఎందుకు జరిగిందో సమాధానం చెప్పాలన్నారు. "భక్తుల రద్దీ పెరుగుతుంటే తితిదే అధికారులు ఏం చేస్తున్నారు .. ప్రతి ఒక్కరికీ చెబుతున్నా.. బాధ్యత తీసుకున్నప్పుడు దాన్ని నెరవేర్చాలి. తమాషా అనుకోవద్దు" అని వ్యాఖ్యానించారు.

బాధ్యత తీసుకున్నవారు వాటిని సక్రమంగా నెరవేర్చాలన్నారు చంద్రబాబు. ఎవరికీ నష్టం కలుగకుండా పద్ధతి ప్రకారం పనిచేయడం నేర్చుకోండంటూ అధికారులకు క్లాస్ పీకారు. టీటీడీ ఈవో, కలెక్టర్, ఎస్పీ, అధికారులపై సీఎం అసహనం వ్యక్తం చేశారు. 2వేల మందే పడతారు అనుకున్నప్పుడు.. 2500 మందిని లోపలికి ఎందుకు పంపించారని టిటిడి అధికారులను, పోలీసులను నిలదీశారు. భక్తులు కూర్చున్నప్పుడు పరిస్థితి బాగానే ఉందన్న అధికారులు.. బయటకు వదిలేటప్పుడు ఒక్కసారిగా పరిస్థితి అదుపు తప్పిందని వివరణ ఇచ్చారు అధికారులు. ఇక బైరాగిపట్టెడ దగ్గర బాధ్యతలు తీసుకున్న ఆఫీసర్ ఎవరు.. ఏర్పాట్ల విషయంలో ఎందుకింత వైఫల్యం జరిగింది.. ఎక్కువ మంది ఉన్నప్పుడు గేట్ తీసేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి కదా.. అంటూ చంద్రబాబు ప్రశ్నల వర్షం కురిపించారు.. నిర్వహణ వైఫల్యంతోనే ఈ ఘటన జరిగిందనే అభిప్రాయాన్ని ముఖ్యమంత్రి వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనంతరం అంబులెన్స్ ల లభ్యత గురించి సీఎం ఆరా తీశారు.

బాధితులకు పరామర్శ..

గాయపడి రుయా, స్విమ్స్ లో చికిత్స పొందుతున్న వారిని చంద్రబాబు పరామర్శించారు.. వారికి ధైర్యాన్ని చెప్పారు.. ప్రభుత్వం అన్నివిధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

అలాగే క్షతగాత్రుల కు మెరుగైన వైద్యం అందించాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు.. అనంతరం మార్చురీ వద్ద మరణించిన బాధిత కుటుంబాలను ఓదార్చారు.. ఇది దురదృష్టకరమైన ఘటన అంటూ పేర్కొన్నారు.. ఈ కష్ట సమయంలో ప్రభుత్వం అంతా తోడుగా ఉంటుందని వారికి చెప్పారు.

అనంతరం చంద్రబాబు ఈ ఘటనపై టిటిడి, పోలీస్, రెవెన్యూ అధికారులతో సమీక్ష నిర్వహించారు.. వైకుంఠ ఏకాదశి పది రోజులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.. ఏ చిన్న పొరపాటుకు తావివ్వవద్దని కోరారు. అందరూ సమన్వయంతో పనిచేయాలని కోరారు.. సాధ్యమైనంత త్వరగా ఈ ఘటనపై తనకు నివేదిక ఇవ్వాలని కలెక్టర్ ను కోరారు.

ఈ పర్యటనలో రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, హోం మినిస్టర్ అనిత, దేవాదాయ ధర్మాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, జల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, టిటిడి చైర్మన్ బి.ఆర్.నాయుడు, టిటిడి ఈవో శ్యామలరావు, డీఐజీ షిమోషి బాజ్పాయ్, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు, టీటీడీ జేఈఓ గౌతమి, పలువురు ఎమ్మెల్యేలు తదితర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

మానవుడి భవిష్యత్తు యుద్ధంలో కాదు .. బుద్ధుడిలో ఉంది

ప్రవాస భారతీయ దినోత్సవంలో ప్రధాని మోడీ

భువనేశ్వర్ జనవరి 9 (ఎక్స్ ప్రెస్ న్యూస్);మానవుడి భవిష్యత్తు యుద్ధంలో లేదని .. బుద్ధుడిలో ఉందని ప్రధాని మోడీ వ్యాఖ్యానించారు. అశోకుడు ఖడ్గంతో సామ్రాజ్య విస్తరణకు అవకాశం ఉన్నా బౌద్ధం స్వీకరించారని గుర్తు చేశారు. గురువారం ఒడిశా లోని భువనేశ్వర్‌లో జరుగుతున్న 18 వ ప్రవాస భారతీయ దినోత్సవ కార్యక్రమంలో రష్యా, ఇజ్రాయెల్ పేర్లు ప్రస్తావించకుండా ప్రధాని మోడీ ఈ వ్యాఖ్యలు చేశారు. ఒడిశాలో అడుగడుగునా వారసత్వం కనిపిస్తుందని పేర్కొన్నారు. ఇక్కడి నుంచి వ్యాపారులు సుమత్రా, బాలి, జావా వంటి ప్రాంతాలకు వెళ్లి వ్యాపారాలు చేసేవారని గుర్తు చేశారు. " భారత్ ప్రజాస్వామ్యానికి కేవలం తల్లి లాంటిది మాత్రమే కాదు.. అది మన జీవితాల్లో భాగం..విదేశాల్లో జీవించేవారు భారత్‌కు రాయబారులుగా నేను చూస్తాను.భారత్ నుంచి యువత పూర్తి నైపుణ్యాలతో విదేశాలకు వెళ్లేలా చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. జీ 20 సందర్భంగా దేశ వ్యాప్తంగా సదస్సులు నిర్వహించి భారత్ వైవిధ్యాన్ని ప్రపంచానికి తెలియజేశాం. మనవారసత్వ , విభిన్న సంస్కృతులను ప్రపంచం గమనిస్తోంది. భారత్ స్వాతంత్ర్యం సాధించడానికి ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రవాసులుకూడా తోడ్పడ్డారు. ప్రవాస భారతీయులు వచ్చే ఏడాది ఈ ఉత్సవానికి వచ్చే సమయంలో కనీసం ఐదుగురు విదేశీ మిత్రులను తమతోపాటు తీసుకురండి. భారత్ కేవలం యువ దేశమే కాదు.. నిపుణులైన యువకుల దేశం. భారత్‌కు విశ్వబంధువుగా గుర్తింపు ఉంది. దానిని మరింత బలోపేతం చేయాలి. " అని మోడీ ప్రవాస భారతీయులకు పిలుపునిచ్చారు. మహాకుంభ్, సంక్రాంతి, లోహిర్, మాగ్ బిహు వంటి పండగల సీజన్‌లో ప్రవాస భారతీయ వేడుకలు జరగడం విశేషమన్నారు. ఈ సందర్భంగా ట్రినిడాడ్ అండ్ టొబాగో అధ్యక్షుడు క్రిస్టీనే కార్ల వీడియో సందేశం పంపించారు. ఆమె భారత్ పురోగతిని కొనియాడారు.

ప్రవాసి భారతీయ టూరిస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు ప్రారంభం

ఈ ఉత్సవాల్లో భాగంగా ప్రవాసి భారతీయ ఎక్స్‌ప్రెస్ రైలును భువనేశ్వర్‌లో గురువారం ఉదయం 10.45 గంటలకు జెండా ఊపి మోడీ రిమోట్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా మోడీ ఇలా అన్నారు. " మిత్రులారా.. మేం మీ సౌలభ్యం , సౌకర్యానికి చాలా ప్రాముఖ్యత ఇస్తాం. మీ భద్రత,శ్రేయస్సు, మా మొదటి ప్రాధాన్యత. మన విదేశీ భారతీయులు ఎక్కడ ఉన్నా , సంక్షోభ సమయాల్లో వారికి సహాయం చేయడం మా బాధ్యతగా భావిస్తున్నాం. నేటి భారత విదేశాంగ విధానానికి మార్గదర్శక సూత్రాలలో ఇదీ కూడా ఒకటని పేర్కొన్నారు.

రాబోయే అనేక దశాబ్దాల వరకు భారత దేశం ప్రపంచం లోనే అత్యంత యువ, అత్యంత నైపుణ్యం కలిగిన జనాభా కలిగిన దేశంగా ఉంటుంది. నైపుణ్యం కలిగిన ప్రతిభావంతుల కోసం ప్రపంచ డిమాండ్‌ను తీర్చగల సామర్థం భారత దేశానికి ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్, ఒడిశా సీఎం మోహన్ చరణ్ మాఝీ తదితరులు పాల్గొన్నారు.

భూ భారతి బిల్లుకు గవర్నర్ ఆమోదముద్ర..

హైదరాబాద్, జనవరి 9: తెలంగాణ ప్రభుత్వం తీసుకువచ్చిన భూభారతి చట్టానికి ఆమోద ముద్ర పడింది. భూభారతి చట్టానికి రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోదం తెలిపారు. డిసెంబర్ 20వ తేదీన భూభారతి బిల్లును తెలంగాణ అసెంబ్లీ ఆమోదించిన విషయం తెలిసిందే. అనంతరం డిసెంబర్ 30వ తేదీన గవర్నర్ కార్యాలయానికి భూభారతి బిల్లు చేరింది. ఈరోజు భూభారతి చట్టానికి ఆమోదం తెలుపుతూ గవర్నర్ నిర్ణయం తీసుకున్నారు. దీంతో త్వరలోనే భూభారతి మార్గదర్శకాలను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయనుంది. మార్గదర్శకాలపై సర్కార్ కసరత్తు చేస్తోంది.

గవర్నర్ ఆమోదించిన భూభారతి బిల్లు కాపీని గురువారం సచివాలయంలో మంత్రి శ్రీనివాస్ రెడ్డికి రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్ అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. వీలైనంత త్వరగా చట్టాన్ని అమలులోకి తెస్తామన్నారు. ప్రజలకు మెరుగైన రెవెన్యూ సేవలు అందిస్తామని పేర్కొన్నారు. రెవెన్యూ చట్టం -2020 వల్ల తెలంగాణ రాష్ట్రంలో సామాన్య ప్రజలు, రైతులు అనేక సమస్యలు ఎదుర్కోన్నారు .

ఈ చట్టం తీసుకువచ్చి మూడు సంవత్సరాలు గడచినా కూడా విధివిధానాలను రూపొందించలేదు. భూ సమస్యలేని గ్రామం తెలంగాణలో లేదు. గత ప్రభుత్వం తమ వ్యక్తిగత స్వార్థం కోసం ప్రయోజనాల కోసం రెవెన్యూ వ్యవస్థను మూర్తిగా చిన్నాభిన్నం చేసింది. గత ప్రభుత్వంలో కొందరి గుప్పిట్లోనే కొందరికే పరిమితమైన రెవెన్యూ సేవలను గ్రామస్థాయి వరకు అందించడానికి మా ప్రభుత్వం విస్తృతమైన చర్యలు చేపట్టింది . గ్రామాలలో రెవెన్యూ పాలనను చూడడానికి ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒక రెవెన్యూ అధికారిని నియమించబోతున్నామని ఇందుకు సంబంధించిన కసరత్తు కొలిక్కివచ్చింది.

ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఇందిరమ్మ ప్రభుత్వం పనిచేస్తోంది.ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా రెవెన్యూ విభాగం పనిచేయాలి, రెవెన్యూ వ్యవస్థను ప్రజలకు చేరువ చేయాలన్నదే ఈ ప్రభుత్వ ఆకాంక్ష. ప్రజాపాలనలో ప్రజలు కేంద్రబిందువుగా మా ప్రభుత్వ నిర్ణయాలు, ఆలోచనలు ఉంటాయి. వాటిని దృష్టిలో పెట్టుకొని సామన్య ప్రజలు సంతోషపడేలా రెవెన్యూశాఖలో అధికారులు, సిబ్బంది సమిష్టిగా పనిచేయాలి అని అన్నారు.

సుక్మాలో ఎదురుకాల్పులు
ముగ్గురు మావోయిస్టుల మృతి

రాయపూర్ , జనవరి 8: ఛత్తీస్‌గఢ్ బీజాపూర్ జిల్లా సరిహద్దు సుక్మా సమీపాన గురువారం ఉదయం భద్రతా సిబ్బందికి, మావోయిస్టుల మధ్య ఎదురు కాల్పులు జరిగాయి. అటవీ ప్రాంతంలో ఉదయం భద్రతా సిబ్బంది ఉమ్మడి బృందం యాంటీ మవోయిస్టు ఆపరేషన్ నిర్వహిస్తున్నప్పుడు కాల్పులు చోటు చేసుకున్నాయి. ఈ కాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు మృతి చెందారు.

ఈ ఏడాదిలో రెండో సంఘటన

డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్, స్పెషల్ టాస్క్ ఫోర్స్, కోబ్రా (కమాండో బెటాలియన్ ఫర్ రిజల్యూట్ యాక్షన్), సీఆర్‌పీఎఫ్ కు చెందిన జవాన్లు ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నారు.

అడపాదడపా కాల్పులు జరుగుతూనే ఉన్నాయని, ఈ ఏడాదిలో ఇది రెండో సంఘటన. ఈ నెల ఐదో తేదీన జరిగిన ఎన్‌కౌంటర్ లో ఐదుగురు మావోయిస్టులు మృతి చెందారు. అలాగే ఈ నెల 6వ తేదీన కుట్రు పోలీస్ స్టేషన్ పరిధిలోని అంబేలి సమీపంలో మావోయిస్టులు మందుపాతర పేల్చి ఎనిమిది మంది జవాన్లు, డ్రైవర్ మృతి చెందిన విషయం తెలిసిందే.

తొక్కిసలాట మృతులకు నష్టపరిహారం ఒక్కొక్కరికి రూ.25లక్షలు సాయం

తిరుపతి, జనవరి 9:తిరుపతిలో గత రాత్రి జరిగిన తొక్కిసలాటలో మరణించిన వారికి ప్రభుత్వం నష్టపరిహారం ప్రకటించింది. మరణించిన ప్రతి ఒక్కరికీ రూ.25లక్షలు అందజేయనున్నట్లు మంత్రి అనగాని సత్య ప్రసాద్ ప్రకటించారు. అలాగే గాయపడిన వారికి కూడా తగిన నష్టపరిహారం అందజేస్తామన్నారు. గాయపడిన ప్రతి ఒక్కొరికీ వారు కోలుకునే వరకూ ప్రభుత్వమే వారి హాస్పిటల్ ఖర్చులు భరిస్తుందని, అవసరమైన అన్ని వైద్య సేవలు అందిస్తామని చెప్పారు.

ఇదిలా ఉంటే నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మాజీ ముఖ్యమంత్రి జగన్ లు తిరుపతి వెళ్లనున్నారు. వారు బాధిత కుటుంబాలను పరామర్శించనున్నారు.

తొక్కిసలాట ఘటనపై దర్యాప్తు జరుగుతోంది.. మంత్రి సత్యకుమార్

తిరుపతి, జనవరి 9:: తొక్కిసలాట ఘటనపై ప్రస్తుతం దర్యాప్తు జరుగుతోందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. స్విమ్స్ లో బాధితులను పరామర్శించిన అనంతరం మంత్రి మాట్లాడుతూ? క్యూలైన్లో భక్తులకు ఇలా జరగడం దురదృష్టకరమన్నారు. ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విచారణకు ఆదేశించారన్నారు.

ప్రభుత్వం వేగంగా స్పందించిందన్నారు. మరణించిన వారి కుటుంబాలకి రూ.25లక్షల నష్టపరిహారాన్ని ప్రకటించిందన్నారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని సీఎం అధికారులను ఆదేశించారన్నారు. ఇప్పటికే స్వల్ప గాయాలతో హాస్పటల్ కు చేరిన చాలామంది డిశ్చార్జ్ అయ్యారన్నారు.

మరో 35మంది స్విమ్స్ లో చికిత్స పొందుతున్నారన్నారు. ప్రస్తుతం చికిత్స పొందుతున్న వారి పరిస్థితి నిలకడగా ఉందన్నారు. పోస్టుమార్టం తర్వాత మృత దేహాలను ఆయా గ్రామాలకు పంపించేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న చాలా మంది భక్తులు తమకు శ్రీవారి దర్శనం కల్పించాలని కోరారు.

ముగిసిన కెటిఆర్ ఎసిబి విచారణ..ఏడు గంటల పాటు ప్రశ్నల వర్షం..

–హైదరాబాద్, ఆంధ్రప్రభ: ఫార్ములా ఈ కారు రేసు కేసులో కెటిఆర్ తో ఎసిబి విచారణ ముగిసింది. ఇప్పటివరకు అధికారులను విచారించింది ఏసీబీ.. గురువారం ఏ-1నిందితుడిగా ఉన్న కేటీఆర్ తో నేటి ఉదయం విచారణ చేపట్టింది. మొత్తం ఏడు గంటల పాటు వివిధ అంశాలపై ప్రశ్నలు సంధించి కెటిఆర్ నుంచి సమాధానాలు రాబట్టారు..తొలుత హెచ్ఎండీఏ నిధుల దుర్వినియోగంపై ప్రశ్నలు సంధించారు. ఐఏఎస్ అధికారులు అరవింద్ కుమార్, దాన కిషోర్ ఇచ్చిన స్టేట్ మెంట్ ఆధారంగా ప్రశ్నలు సంధించారు. రూల్స్ ఎందుకు బ్రేక్ చేశారు. బిజినెస్ రూల్స్ ఎందుకు పాటించలేదు. నిధుల బదిలీపై ఆర్థికశాఖ అనుమతి ఎందుకు తీసుకోలేదు.

నిధులు బదిలీ చేయాలనీ ఎవర్ని ఆదేశించారు. బలవంతం చేశారా.. ఎన్నికల కోడ్ ఎందుకు ఉల్లంఘించారు.. అప్పటి సీఎం పర్మిషన్ తీసుకున్నారా.. ఏకపక్ష నిర్ణయం ఏ లెక్కన తీసుకున్నారు? అనే ప్రశ్నలు సంధించినట్లు తెలుస్తోంది. ఇక.. ఫార్ములా ఈ రేసు నిర్వహణ సంస్థకు అగ్రిమెంట్లు వ్యవహారాన్ని ఏసీబీ ప్రశ్నించనున్నట్టు తెలుస్తోంది. తొలుత రేసింగ్ నిర్వహించినప్పుడు నిధులు ఏ విధంగా చెల్లించారు.. స్పాన్సర్‌గా గ్రీన్ కో కంపెనీని ఎవరు ప్రతిపాదించారు.. ఎఫ్ఈవో కంపెనీ పెట్టకుండా.. స్పాన్సర్‌గా ఉండాలని మీరు కోరారా.. అని ప్రశ్నించినట్టు సమాచారం.

అంతకు ముందు ఉదయం ఇంటి నుంచి నేరుగా ఏసీబీ ఆఫీసుకు కేటీఆర్ తన న్యాయవాది రామచంద్రరావుతో చేరుకున్నారు. . ఆ వాహనాన్ని గురించిన పోలీసులు, గేటు తీసి లోపలికి పంపారు. కేటీఆర్ తన కారు పార్కింగ్ చేసి ఆఫీసులోకి వెళ్లారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గదిలోకి కేటీఆర్‌ను అధికారులు తీసుకెళ్లారు. లాయర్‌ను పక్క రూమ్‌లో కూర్చోబెట్టారు. 10 నిమిషాల తర్వాత విచారణ అధికారులు కేటీఆర్ రూమ్‌లోకి ఫైల్స్ పట్టుకుని వచ్చారు. కేటీఆర్‌ను ముగ్గురు అధికారులు విచారించారు.. మధ్యలో అరగంట పాటు లంచ్ బ్రేక్ ఇచ్చారు..

అన్ని వర్గాల సంక్షేమానికి కృషి : ఎమ్మెల్యే బండారి

హైదరాబాద్, జనవరి 9:ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని వర్గాల సంక్షేమానికి తన వంతు కృషి చేయను న్నట్లు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. చర్లపల్లి డివిజన్ పరిధిలోని చర్లపల్లి పారిశ్రామికవేత్తల భవనంలో (సీఐఏ)చర్లపల్లి ఫాస్టర్స్ ఫెలోషీప్ అధ్యక్షుడు బీఏ.పాల్ ఆధ్వర్యంలో నిర్వహించిన సెమి క్రిస్మస్ వేడుకలకు ఎమ్మెల్యే స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవితో కలిసి హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గ పరిధిలోని క్రిస్టియన్ల సంక్షేమానికి కృషి చేస్తున్నామని, ముఖ్యంగా క్రిస్మస్ వేడుకల సందర్భంగా చర్చిల వద్ద సౌకర్యాలు కల్పించమన్నారు.

నియోజకవర్గ పరిధిలోని పలు కాలనీలలో ఉన్న చర్చిల వద్ద భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సౌకర్యాలు కల్పించామని ఆయన గుర్తు చేశారు.

అనంతరం ఎమ్మెల్యే, కార్పొరేటర్‌ను పలు పార్టీలకు చెందిన నాయకులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నేమూరి మహేశ్‌గౌడ్, నియోజకవర్గం క్రిస్టియన్ సంఘాల కోఆర్డినేటర్ సద్దుణరావు, జాన్, మణిక్యాల్‌రావు, సామ్యేల్, విద్యసాగర్, స్టీఫెన్, జైపాల్, నాగేశ్వర్‌రావు, శేఖర్, కిశోర్, సాధు సుందర్‌సింగ్, డానియల్, సామెల్, సాల్మాన్‌రాజు, రాజు, అనిల్ లోక్‌నాథ్, డాక్టర్ మాదాస్, తదితరులు పాల్గొన్నారు.

శంషాబాద్ లో చెరువులపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఫోకస్

హైదరాబాద్, జనవరి 9: శంషాబాద్ లో చెరువులపై హైడ్రా ఫోకస్ పెట్టింది. చారినగర్ లో కబ్జాలకు గురైన గొల్లవానికుంట, ధర్మోజికుంటను హైడ్రా కమిషనర్ రంగనాథ్ పరిశీలించారు. సుమారు 23 ఎకరాలు ఉండాల్సిన చెరువు పూర్తిగా కనిపించకుండా పోయిందని, ఇంత జరుగుతున్నా ఎందుకు పట్టించుకోలేదని ఇరిగేషన్ అధికారులపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండు, మూడు రోజుల్లో పరిశీలించి కబ్జాకు గురైన కుంటలను గుర్తించి చర్యలు తీసుకుంటామని చెప్పారు.

నోటీసులు జారీ చేసి ఆక్రమణల తొలగింపు

ఈ సందర్భంగా కమిషనర్ రంగనాథ్ మాట్లాడుతూ కబ్జా చేసిన వ్యక్తులకు వెంటనే నోటీసులు అందజేసి అక్రమాలను తొలగించాలని అధికారులను ఆదేశించారు. మరో రెండు రోజుల్లో తిరిగి ఈ ప్రదేశాన్ని సందర్శిస్తానని తెలిపారు. ధరణి పోర్టల్ లో శంషాబాద్ విలేజ్ పేరు లేకపోవడంపై మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా, ఈ అంశాన్ని పరిశీలిస్తానని తెలిపారు. పూర్తిగా కబ్జాలకు గురైయ్యేంత వరకు అధికారులు తిరిగి చూడకపోవడంపై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. సరైన చర్యలు తీసుకోకపోతే అధికారులపై కూడా చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

ప్రపంచవ్యాప్తంగా హిందీ మాట్లాడే ప్రజలు 61 కోట్లు ఉన్నారు !

(10 జనవరి "ప్రపంచ హింది దినోత్సవం లేదా విశ్వ హిందీ దివస్" సందర్భంగా)

హిందీ భాష ఒక్క హిందుస్థాన్‌కే పరిమితం కాకుండా ప్రపంచవ్యాప్తంగా 610 మిలియన్ల ప్రజలు మాట్లాడుతున్నారు. ఇంగ్లీష్ (1,456 మిలియన్లు), మాండరిన్ చైనీస్(1,138 మిలియన్లు) తర్వాత అటుకులు మాట్లాడే 'ప్రపంచ భాష'గా హిందీకి ప్రత్యేకత ఉన్నది. హిందీ భాష వ్యాప్తిలో సినిమా పాత్ర వెలకట్టలేనిది. ప్రపంచంలోనే అతి పెద్ద బాలీవుడ్ ఫిలిమ్ ఇండస్ట్రీ విడుదల చేస్తున్న హిందీ సినిమాలతో ప్రపంచ దేశాలన్నింటిలో హిందీ విస్తృత ప్రచారం, ఆదరణ, మక్కువ క్రమంగా పెరుగుతున్నది. తొలిసారిగా 10 జనవరి 1975న హిందీ భాష ప్రాధాన్యం, మాధుర్యాలు, భాషాభిమానాల ఏకీకరణ, ప్రముఖ రచయితల ప్రస్తావనల లక్ష్యాలతో కూడిన ''ప్రపంచ హిందీ మహాసభలు'' పెద్ద ఎత్తున విజయవంతంగా నిర్వహించారు. ఈ రోజుకు గుర్తుగా 2006 నుంచి ప్రతి ఏట 10 జనవరిన "ప్రపంచ హిందీ దినోత్సవం లేదా విశ్వ హిందీ దివస్" నిర్వహించుతోవడం ఆనవాయితీగా మారింది.

విశ్వ ఐక్యత, సాంస్కృతిక సమీకరణకు హిందీ భాష:

ప్రపంచ హిందీ దినం సందర్భంగా హిందీ భాష మాట్లాడడం, రచనలు, సాహిత్యం, హిందీ భాషను మాట్లాడే ప్రపంచ మానవాళిని ఏకం చేయడం, సంస్కృతులను ప్రచారం చేయడానికి ఈ వేదికలను ఉపయోగిస్తున్నారు. అంతర్జాతీయ వేదికల్లో హిందీ భాషకు పట్టం కట్టడం, సాహిత్య వారసత్వాల పరిరక్షణ,విద్యాలయాల్లో హిందూ భాష బోధనలను ప్రోత్సహించడం, హిందీ భాషకు అందాన్ని ఆదరణను తీసుకువచ్చిన సాహితీవేత్తలను సముచితంగా గౌరవించడం ఈ వేదికలో విధిగా జరగాలి. ప్రపంచ హిందీ దినం-2025 థీమ్‌గా "ఏకత, సాంస్కృతిక ఆత్మగౌరవ ప్రపంచ గొంతుక-హిందీ" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం చేస్తున్నారు. డిజిటల్ అంతర్జాల సాంకేతిక ప్రపంచ ఏకీకరణలో హిందీ కూడా ప్రధాన భూమిక నిర్వహించే విధంగా కార్యక్రమాలు నిరంతరం కొనసాగాలని భాషాభిమానులు కోరుకుంటున్నారు.

యూరోపియన్ భాషలతో హిందీకి సారూప్యతలు:

సంస్కృత భాష నుండి జనించిన ఇండో-ఆర్యన్ భాషగానే కాకుండా ఇండో-యూరోపియన్ భాషగా కూడా హిందీ పేరుంది. ఈ కారణంగానే యూరోపియన్ భాషలతో, ముఖ్యంగా ఆంగ్ల భాషతో హిందీకి పలు సారూప్యతలు కనిపిస్తాయి. భారత దేశంలో అధికారిక భాషగా హిందీకి ప్రత్యేక స్థానం ఇవ్వబడింది మన దేశంలో 345 మిలియన్ల ప్రజలు హిందీ మాట్లాడితే ప్రపంచవ్యాప్తంగా దాదాపు 610 మిలియన్ల జనులు హిందీ భాషలో సంభాషిస్తున్నారు. ఆసియా ఖండంలో అధిక జనులు హిందీ మాట్లాడుతుండగా దక్షిణ ఆఫ్రికా, అమెరికా, ఫిజీ, మారిషస్, బంగ్లాదేశ్, యెమన్, ఉగాండా లాంటి దేశాల్లో కూడా భాష పోషణ కనిపిస్తుంది. నేడు మేధో వలసలు పెరగడంతో ప్రపంచ దేశాలకు కూడా హిందీ విస్తరించడా క్రమంగా పెరుగుతున్నది. దేవనగరి లిపిలో ప్రకటించే హిందీకి మృదు భాషగా కీర్తి ఉన్నది. ఉత్తర భారతంలోని రాష్ట్రాల ప్రజలు హిందీ భాషను అధికంగా వినియోగిస్తున్నారు. 14 సెప్టెంబర్ 1949 రోజున హిందీని అధికారిక భారత భాషగా తీర్మానించిన కారణంగా 14 సెప్టెంబర్ రోజున "జాతీయ హిందీ దినం" కూడా ప్రతి ఏట నిర్వహించుకుంటున్నామని మరిచి పోరాదు.

హిందీ భాషను విశ్వవ్యాప్తంగా ప్రచారం చేయడం, హిందీ భాష సంస్కృతులను కాపాడడం, విద్యాపరంగా ప్రోత్సహించడం, భాషను కాపాడుకోవడం, సాంస్కృతిక వినియమ మాధ్యమాల, అంతర్జాతీయ ఏకీకరణ సాధనంగా వినియోగించానికి ప్రతి ఒక్క భాషాభిమానం కృషి చేయాలి. ప్రపంచ హిందీ దినం రోజున సాహితీ కార్యక్రమాలు, హిందీ భాష ఆధార పోటీలు, విద్యాబోధనలు, సాంస్కృతిక వేడుకలు, ప్రచార మాధ్యమాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించే వేదికగా ఉపయోగపడాలి.

- డా॥బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

బొగ్గు రంగం భవిష్యత్తుకు రూపు రేఖల కల్పన

న్యూఢిల్లీ, జనవరి 9:బొగ్గు శాఖ 'చింతన్ శిబిర్ 2.0'ను ఈ రోజు సుష్మా స్వరాజ్ భవన్‌లో విజయవంతంగా నిర్వహించింది. బొగ్గు రంగంలో నవకల్పనలనూ, స్థిరత్వాన్నీ పెంచడానికీ, రాబోయే కాలంలో ఈ రంగానికంటూ ఒక మార్గసూచీని తయారు చేయడంలో సహకరించుకోవడానికీ ఒక వేదికను ఈ కార్యక్రమం ద్వారా అందించారు. బొగ్గు, గనుల శాఖ కేంద్ర మంత్రి శ్రీ జి.కిషన్ రెడ్డి ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించగా, ఆ శాఖ సహాయ మంత్రి శ్రీ సతీష్ చంద్ర దుబే సహాధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన చర్చల్లో కార్యదర్శి (బొగ్గు శాఖ) శ్రీ విక్రం దేవ్ దత్, అదనపు కార్యదర్శులు రూపీందర్ బ్రార్, విస్మిత తేజ్‌లతోపాటు బొగ్గు పీఎస్‌యూలన్నిటి సీఎమ్‌డీలు, డైరెక్టర్లు ఉత్సాహంగా పాల్గొన్నారు.

'చింతన్ శిబిర్ 2.0'లో బొగ్గు, గనుల శాఖ కేంద్ర మంత్రి శ్రీ జి.కిషన్ రెడ్డి ప్రధానోపన్యాసాన్నిస్తూ, భారతదేశంలో ఇంధన భద్రతకు పూచీపడడంలో బొగ్గు రంగానిది కీలక పాత్ర అని స్పష్టం చేశారు. ఈ రంగానికి స్థిరత్వం, నవకల్పనల పరంగా ఎదురవుతున్న సవాళ్లను కూడా మంత్రి ప్రస్తావించారు. దేశం సంప్రదాయక ఇంధన వనరుల నుంచి కొత్త రకం ఇంధన వనరుల వైపునకు మళ్లే క్రమంలో బొగ్గు రంగం ముఖ్య పాత్రధారిగా ఉండేటట్టుగా చూడడానికి ప్రభుత్వం పూర్తి చిత్తశుద్ధిని కనబరుస్తుందనీ, ఉత్పత్తిని పెంచడంపైనా, స్వచ్ఛ సాంకేతికలన్నిటినీ ఏకీకృతం చేయడంపైనా, పర్యావరణాన్ని సంరక్షించడంపైనా ప్రభుత్వం శ్రద్ధ తీసుకొంటుందనీ ఆయన పునరుద్ఘాటించారు. బొగ్గు గనుల తవ్వకం పద్ధతుల్లో గ్లోబల్ స్థిరీకరణ లక్ష్యాల్ని అనుసరించాల్సిన అవసరం ఉందనీ, అంతేకాకుండా కోల్ గ్యాసిఫికేషన్ (బొగ్గును గ్యాస్‌గా మార్చిడి చేసే ప్రక్రియ) వంటి వినూత్న సాంకేతిక పరిజ్ఞానాన్ని అవలంబిస్తూ కర్బన ఉద్గారాలను తగ్గించడంతోపాటు స్థిరీకరణ దృష్టిలో పెట్టుకొని ఉత్తమ విధానాల్ని పాటించాలనీ శ్రీ కిషన్ రెడ్డి ప్రధానంగా చెప్పారు.

గనుల్లో తవ్వకాన్ని కొనసాగించే కార్యకలాపాల్లో భద్రతకు పెద్దపీట వేయాలని శ్రీ కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ సూత్రం రాజీ పడడానికి ఎంతమాత్రం తావు లేదన్న విషయాన్ని ఈ రంగంలోని ఆసక్తిదారులంతా గుర్తుంచుకోవాలని కూడా ఆయన చెప్పారు. శ్రామికుల ప్రాణాలకు అభయాన్నివ్వడానికీ, శ్రామికలోకం అభ్యున్నతికి పూచీపడడానికీ నిర్దుష్ట సురక్షత ప్రమాణాలను అలుపరచాలనీ, అత్యంత ఆధునిక టెక్నాలజీలను వినియోగించాలనీ బొగ్గు రంగ పీఎస్‌యూలకూ, పరిశ్రమ భాగస్వామ్య సంస్థలకూ ఆయన విజ్ఞప్తి చేశారు. గనులను మూసివేసేటప్పుడు పాటించడానికి పటిష్టమైన వ్యవస్థను ఏర్పరచాల్సిన అవసరం ఉందనీ, అలాగే జీవవైవిధ్య సంరక్షణపైనా , భూములను వాపసు తీసుకోవడంపైనా దృష్టిని కేంద్రీకరించాలనీ, తవ్వకం ముగించిన గని ప్రాంతాలను సాముదాయిక కార్యకలాపాలకూ, జీవావరణ సమతుల్య పరిరక్షణకూ ఉద్దేశించిన కూడలి ప్రాంతాలు (హబ్స్)గా తీర్చిదిద్దాలనీ మంత్రి ప్రధానంగా చెప్పారు.

నిలకడతనంతో కూడిన వృద్ధిని సాధించడంలో సామాజం పోషించే పాత్ర కూడా కీలకమని మంత్రి స్పష్టం చేశారు. "బొగ్గు గనుల తవ్వకం దేశ ప్రజల ఇంధన అవసరాలను తీర్చడం ఒక్కటే కాకుండా గనులకు సమీప ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజల అభ్యున్నతికి కూడా తోడ్పడాలి" అని ఆయన అన్నారు. స్థానిక సముదాయాలతోనూ, స్వయంసహాయ బృందాలతోనూ క్రియాశీల సంబంధాల్ని ఏర్పరచుకోవాలనీ, ఆరోగ్య సంరక్షణనూ, విద్యనూ, జీవనోపాధులనూ మెరుగుపరచే సంక్షేమ కార్యక్రమాలను ప్రోత్సహించాలనీ బొగ్గు పీఎస్‌యూలకు, ఆసక్తిదారులకు శ్రీ కిషన్ రెడ్డి సూచించారు. నైపుణ్యాభివృద్ధికీ, ఉద్యోగకల్పనకూ, పర్యావరణ పరిరక్షణకూ ఉద్దేశించిన కార్యక్రమాల్ని నిర్వహించడం బొగ్గు రంగ కార్యకలాపాలతో ముడిపడ్డ స్వాభావిక కార్యక్రమాలుగా రూపొందాలని ఆయన ఉద్ఘాటించారు.

బొగ్గు శాఖ కార్యదర్శి శ్రీ విక్రం దేవ్ దత్ మాట్లాడుతూ, కొత్త కొత్త ఆలోచనలను ఆచరణలో పెడుతూ, ఇప్పుడు అమలుచేస్తున్న విధానాలలో మంచి మార్పులను ప్రవేశపెట్టడానికి ఉన్న అవకాశాల్ని కనుగొని బొగ్గు రంగాన్ని రాబోయే కాలానికి సర్వసన్నద్ధంగా తీర్చిదిద్దాలన్నారు. బొగ్గు ఉత్పత్తిని పెంచడానికి ఆలోచనపూర్వక విధానాల్నీ, పద్ధతి ప్రకారం నడిచే విధానాల్నీ పాటిస్తూనే, దేశ ప్రజల అవసరాలు అంతకంతకూ పెరుగుతుండడాన్ని దృష్టిలో పెట్టుకొని ఆ అవసరాలను తీర్చడానికి బొగ్గు ఉత్పత్తిని పెద్ద ఎత్తున పెంచడానికి ప్రాధాన్యాన్ని ఇవ్వాలనీ ఆయన ప్రధానంగా చెప్పారు.

కార్యకలాపాలను సాఫీగా సాగేటట్టు చూడడానికి సమర్థ, సత్వర, ఖర్చులు తక్కువగా ఉండే బొగ్గు తరలింపు ప్రక్రియల్ని చేపట్టాలనీ, అంతరాయాలకు తావివ్వని పద్ధతుల్ని అనుసరించాలనీ కూడా శ్రీ దత్ సూచించారు. బొగ్గు రంగంలో అన్ని విధాలైన కార్యకలాపాల్లోనూ నిలకడతనానికీ, గనుల మూసివేతలో క్రమబద్ధతకూ ప్రాముఖ్యాన్నిస్తూ, జీవవైవిధ్య పునరుద్ధరణతోపాటు పర్యావరణమైత్రీపూర్వక స్పృహతో కూడిన విధానాలను అనుసరించాలని తమ మంత్రిత్వ శాఖ కట్టుబడి ఉందని ఆయన పునరుద్ఘాటించారు.

బొగ్గు రంగాన్ని తీర్చిదిద్దడానికి వివిధ కీలక అంశాలపై దృష్టిని సారిస్తూ రెండు లోతైన బృంద చర్చలను కూడా ఈ 'చింతన్ శిబిర్ 2.0'లో నిర్వహించారు.

మొదటి బృంద చర్చకు బొగ్గు శాఖ అదనపు కార్యదర్శి విస్మిత తేజ్ సంధానకర్త పాత్రను పోషించారు. మన దేశ బొగ్గు రంగ భవిష్యత్తుపై ఆమె మాట్లాడారు. బొగ్గు ఉత్పత్తిలో 2 బీటీ (బిలియన్ టన్నులు) ఆకాంక్షాత్మక లక్ష్యాన్ని సాధించడాన్ని గురించీ, బొగ్గు రవాణా వ్యవస్థల్ని మెరుగుపరచడాన్ని గురించీ, భారతదేశంలో ఇంధన మూల వనరుల్లో మార్పు దిశగా వయనించాలన్న క్రమంలో నిర్దేశించుకొన్న లక్ష్యాలకు తోడు అదే క్రమంలో కోల్ గ్యాసిఫికేషన్ వంటి స్వచ్ఛతభరిత సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడాన్ని గురించీ చర్చలో పాలుపంచుకొన్న వారు వారి అభిప్రాయాలను తెలిపారు. ప్రస్తుతం బొగ్గు ఉత్పత్తి స్థాయికీ, 2 బీటీ లక్ష్యానికీ మధ్య ఉన్న అంతరాన్ని భర్తీ చేయడానికి అవలంబించాల్సిన వ్యూహాలనూ వారు చర్చించారు. క్యాప్టివ్ కోల్ బ్లాక్స్‌తోపాటు వాణిజ్య సరళి బొగ్గు బ్లాకుల విషయంలో సమగ్ర ఎస్‌డబ్ల్యూఓటీ విశ్లేషణ (అంటే బలాలు, బలహీనతలు, అవకాశాలు, ముప్పులపై విశ్లేషణ)ను చేపట్టాల్సిన అవసరం ఉందని వారు స్పష్టం చేశారు. ఉత్పత్తి ఖర్చుల్ని తగ్గించుకొనే విధంగా కనరత్తులు చేసి లాభదాయకతను మెరుగుపర్చుకోవడం, గ్రీన్ పవర్‌తో పోటీపడడం, మార్కెట్ అవసరాలకు తగ్గ ఉత్పాదనలను సిద్ధం చేయడం వంటి కీలక అంశాలు కూడా చర్చల్లో ప్రస్తావనకు వచ్చాయి.

తవ్విన బొగ్గును చేరవేసేందుకు పాటిస్తున్న ప్రక్రియలను క్రమబద్ధం చేయాల్సిన అవసరం, రవాణా వ్యవస్థ సామర్థ్యాన్ని పెంచడం, ముఖ్యంగా రైల్వేల, క్యాప్టివ్ కోల్ ఇవాక్యుయేషన్ పద్ధతులను అవలంబించి ఈ పనిని చేయడం సైతం చర్చలో చోటు చేసుకొన్నాయి. స్వల్ప దూరాలకు బొగ్గు రవాణా, దూర ప్రాంతాలకు బొగ్గు రవాణా కోసం రాబోయే కాలాల్లో లాజిస్టిక్స్ పరంగా అమలుచేయాల్సిన వ్యూహాలు, ప్రత్యేకించి కోస్తాతీర ప్రాంతాల్లో బొగ్గు రవాణా పైనా, దేశాంతర్గత బొగ్గు రవాణా పైనా తీసుకోవలసిన శ్రద్ధ పైనా చర్చించారు. దీనికి అదనంగా, బొగ్గును కోల్ గ్యాసిఫికేషన్ తదితర ప్రత్యామ్నాయ పద్ధతులకు వినియోగించడంపైనా, క్లీనర్ కోల్ టెక్నాలజీస్ వైపునకు మళ్లడంలో ఎదురుకాగల సవాళ్లపైనా, నిలకడ తనాన్ని ప్రోత్సహించడానికిగాను కార్బన్ క్యాప్చర్ యుటిలిజేషన్ అండ్ స్టోరేజీ (సీసీయూఎస్) వైపు మొగ్గు చూపడంపైనా ప్రభుత్వం దృష్టిన సారించాలని బృందం ఉద్ఘాటించింది.

బొగ్గు శాఖ అదనపు కార్యదర్శి రూపీందర్ బ్రార్ సమన్వయపరచిన రెండో బృంద చర్చ బొగ్గు గనుల తవ్వకం కార్యకలాపాలు దీర్ఘకాల ప్రాతిపదికన కొనసాగేటట్టు చూడడం, సముదాయం భాగస్వామ్యం అనే అంశాలు ప్రధానంగా సాగింది. గనుల మూసివేతలు, జీవవైవిధ్య సంరక్షణ, గనుల మూసివేతను జీవనోపాధి కల్పనకు అవకాశాలుగా మలచడం వంటి అంశాలపైన కూడా ఈ సందర్భంగా చర్చించారు. జీవావరణ అభివృద్ధి, సామాజిక-ఆర్థిక అభివృద్ధి సాధనల్లో సమతౌల్యాన్ని సాధించడానికి దీర్ఘకాలం పాటు కార్యకలాపాలను కొనసాగించడంలో స్థానిక ప్రజలకు భాగం పంచడం, స్వయంసహాయ బృందాలను భాగస్వామ్యులను చేయడం జరగాలని చర్చలో పాల్గొన్న వారు అభిప్రాయపడ్డారు.

'స్పెషల్ క్యాంపెయిన్ 4.0'లో భాగంగా అసాధారణ పనితీరును కనబరచినందుకు బొగ్గు రంగ పీఎస్‌యూలను కేంద్ర మంత్రి శ్రీ జి. కిషన్ రెడ్డి సన్మానించారు. ఐజీఓటీ కర్మయోగి (తిఊ ఐజీతీఎజీఎనీతి) ప్లాట్‌ఫాంలో అగ్రగామి ఫలితాలను చూపిన వారితో మంత్రి మాట్లాడారు. సామర్థ్యాలను, నైపుణ్యాలను పెంచుకోవడంలో వారు చూపిన అంకిత భావాన్ని ఆయన ప్రశంసించారు. పరిపాలనలో రాణించడానికీ, అందరికీ చక్కని సేవలను అందించడానికీ అవసరమైన నైపుణ్యాలను ప్రభుత్వ ఉద్యోగులకు అందించే ఒక పరివర్తనపూర్వక సాధనం ఐజీఓటీ కార్యక్రమం అని ఆయన అభివర్ణించారు.

బొగ్గు గనుల తవ్వకానికి సంబంధించి స్థిర, బాధ్యతాయుత, సమ్మిళిత ఫ్రేంవర్క్‌ను అనుసరిస్తూ ముందుకుపోవాలన్న మంత్రిత్వ శాఖ నిబద్ధతను పునరుద్ఘాటిస్తూ 'చింతన్ శిబిర్ 2.0' ముగిసింది. కోల్ గ్యాసిఫికేషన్ వంటి వినూత్న సాంకేతికతలను వినియోగిస్తూ, గని ప్రాంతాల్లో భద్రతను బలపరిచే చర్యలు చేపడుతూ, తవ్వకం కార్యకలాపాలు ముగిసిన తరువాత ఆయా ప్రాంతాలను జీవవైవిధ్య సంరక్షక కూడళ్లు (బయోడైవర్సిటీ హబ్స్)గా తీర్చిదిద్దడానికి ప్రాధాన్యాన్నివ్వాలని చర్చల్లో ప్రధానంగా తీర్మానించారు. పెరుగుతున్న ఇంధన అవసరాలను తీర్చడానికి శ్రద్ధ వహిస్తూనే పర్యావరణపరమైన, సామాజికపరమైన బాధ్యతలను నెరవేర్చడానికి కూడా సమాన స్థాయిలో పూచీపడుతూ ప్రపంచ స్థాయి ప్రమాణాన్ని నెలకొల్పడం, 'ఆత్మనిర్భర్ భారత్'ను (స్వయంసమృద్ధ భారత దేశం) ఆవిష్కరించడంలో బొగ్గు రంగం ఒక కీలక పాత్రధారిగా నిలచేలా చొరవ తీసుకోవడం ఈ శిబిరంలో నిర్వహించిన చర్చల ధ్యేయం.

పరస్పర ప్రయోజనాన్ని అందించే భారత్-ఈయూ ఎఫ్‌టీఏను ముందుగా పూర్తి చేయడంపై అంగీకారం

న్యూఢిల్లీ, జనవరి 8: యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టా, ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీకి ఈ రోజు ఫోన్ చేశారు. యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షునిగా బాధ్యతలు స్వీకరించిన ప్రెసిడెంట్ కోస్టాకు ప్రధాని అభినందనలు తెలియజేశారు. గత దశాబ్దంలో భారత్-ఈయూ వ్యూహాత్మక భాగస్వామ్యంలో సాధించిన గణనీయమైన పురోగతి గురించి చర్చిస్తూ, వాణిజ్యం, సాంకేతికత, పెట్టుబడులు, హరిత విద్యుత్, డిజిటల్ స్పేస్‌తో సహా వివిధ రంగాల్లో సంబంధాలను మరింత బలోపేతం చేసే దిశగా కలసి పనిచేసేందుకు ఇద్దరు నాయకులు అంగీకరించారు.

పరస్పర ప్రయోజనాలు అందించే భారత్ - ఈయూ ఎఫ్‌టీఏను ముందుగానే పూర్తి చేయాల్సిన అవసరాన్ని గుర్తించారు. ఇరు పక్షాలకు అనుకూలమైన సమయంలో జరిగే భారత్-ఈయూ శిఖరాగ్ర సమావేశం కోసం నేతలిద్దరూ ఎదురుచూస్తున్నారు.

పరస్పరం ఆసక్తితో కూడిన ప్రాంతీయ, అంతర్జాతీయ పరిణామాలపై తమ అభిప్రాయాలను పంచుకున్నారు. తరచూ సంప్రదింపులు కొనసాగించేందుకు ఇద్దరు నేతలు అంగీకరించారు.

తొక్కిసలాట మృతులకు నష్టపరిహారం ఒక్కొక్కరికి రూ.25లక్షలు సాయం

తిరుపతి, జనవరి 9:తిరుపతిలో గత రాత్రి జరిగిన తొక్కిసలాటలో మరణించిన వారికి ప్రభుత్వం నష్టపరిహారం ప్రకటించింది. మరణించిన ప్రతి ఒక్కరికీ రూ.25 లక్షలు అందజేయనున్నట్లు మంత్రి అనగాని సత్య ప్రసాద్ ప్రకటించారు. అలాగే గాయపడిన వారికి కూడా తగిన నష్టపరిహారం అందజేస్తామన్నారు. గాయపడిన ప్రతి ఒక్కరికీ వారు కోలుకునే వరకూ ప్రభుత్వమే వారి హాస్పిటల్ ఖర్చులు భరిస్తుందని, అవసరమైన అన్ని వైద్య సేవలు అందిస్తామని చెప్పారు.ఇదిలా ఉంటే నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్, మాజీ ముఖ్య మంత్రి జగన్ లు తిరుపతి వెళ్లను న్నారు. వారు బాధిత కుటుం బాలను పరామర్శించనున్నారు.

ఎల్ఆర్ఎస్‌పై కాంగ్రెస్ పార్టీ తన అసలు రంగు బయటపెట్టింది..

-మాజీ మంత్రి, హరీశ్‌రావు ఆగ్రహం

హైదరాబాద్ జనవరి 9 (ఎక్స్ ప్రెస్ న్యూస్);ఎల్ఆర్ఎస్ (ల్యాండ్ రెగ్యులైజేషన్ స్కీమ్) పేరిట 15 వేల కోట్లు ప్రజల ముక్కు పిండి వసూలు చేసేందుకు ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు తెలిపారు. కాంగ్రెస్ రెండు నాలుకల ధోరణికి ఇది మరో నిదర్శనమని పేర్కొన్నారు. ఎల్ఆర్ఎస్ పైన నాడు అడ్డగోలుగా విమర్శలు చేసిన కాంగ్రెస్ పార్టీ నేడు అధికారంలోకి రాగానే అసలు రంగు బయటపెట్టిందని విమర్శించారు. "డబ్బులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతుంటే ఎల్ఆర్ఎస్ పేరిట డబ్బులు దండుకునేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. మేము అధికారంలోకి వస్తే ఎల్ఆర్ఎస్ ఉచితంగా అమలు చేస్తా"మని గతంలో కాంగ్రెస్ నేతలు మాటలు చెప్పారని హరీశ్‌రావు గుర్తుచేశారు. ఇప్పుడేమో ఎల్ఆర్ఎస్ కోసం రెండు రోజులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి ప్రజల నుంచి సొమ్మును దండుకునే కార్యక్రమానికి తెర లేవడం సిగ్గుచేటు అని విమర్శించారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం ఎల్ఆర్ఎస్ ను ఉచితంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.రియల్ ఎస్టేట్ త్వరలో పుంజుకుంటుందని స్వయంగా రెవెన్యూ శాఖ మంత్రి ప్రకటించడం అంటే రియల్ ఎస్టేట్ రంగం కుదేలైందనే కదా అర్థమని హరీశ్‌రావు ప్రశ్నించారు. కాంగ్రెస్ అస్తవ్యస్త పాలన వల్ల రియల్ ఎస్టేట్ కుదేలైందని మేం ముందు నుంచే చెప్పుంటే బుకాయిస్తున్న కాంగ్రెస్ నాయకులు ఇప్పుడు ఏమని సమాధానం చెబుతారని నిలదీశారు. ప్రశ్నిస్తే కేసులు పెట్టడం దాడులు చేయడం మానేసి అభివృద్ధిపై దృష్టి సారించాలని హితవు పలికారు. దారి తప్పిన పాలనను గాడిలో పెట్టే ప్రయత్నం చేయండని సూచించారు.

బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై దాడి హేయనీయం

- బిజెపి ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్

హైదరాబాద్ జనవరి9 (ఎక్స్ ప్రెస్ న్యూస్);బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై కాంగ్రెస్ కార్యకర్తలు, గూండాల దాడిని బిజెపి ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్.తీవ్రంగా ఖండించారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో శాంతిభద్రతలు క్షీణించాయి.బిజెపి కార్యాలయంపై కాంగ్రెస్ గూండాలు దాడిచేసేవరకు పోలీసులు మౌనపాత్ర, ప్రేక్షకపాత్ర వహించడం అన్యాయమని పేర్కొన్నారు. ఇంత జరుగుతున్నా ఇంటిలిజెన్స్ వ్యవస్థ ఏం చేస్తున్నట్లు?కాంగ్రెస్ కార్యకర్తలు ఒక ప్లాన్ ప్రకారం కర్రలు, రాడ్లతో బిజెపి స్టేట్ ఆఫీస్ గేట్ వరకు వచ్చి, పార్టీ నాయకులు, కార్యకర్తలే లక్ష్యంగా దాడి చేస్తుంటే పోలీసులు నిలువరించకపోవడం వెనుక మతలబు ఏంటి అని ప్రశ్నించారు.ఈ దాడిలో ఒక దళిత కార్యకర్త నందు గారికి తీవ్ర గాయాలయ్యాయి. అలాగే బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు గారికి, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్ లకు గాయాలయ్యాయి. కాంగ్రెస్ కార్యకర్తలు రాళ్లతో విసిరి, రాడ్లతో దాడి చేసి దళిత కార్యకర్త నందు తలపగిలి రక్తం వచ్చేలా గాయపర్చారు.ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇటువంటి చర్యలను ఉపేక్షించకూడదు.ఈ దాడి ఘటనకు సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ బాధ్యత వహిం చాలణి డిమాండ్ చేసారు.. ప్రభు త్వాలు ప్రజల రక్షణ కోసం పనిచే యాలి. కాని, ప్రభుత్వం, పోలీసు యంత్రాంగమే ఇటువంటి దాడులను ప్రోత్సహించడం ఎంతవరకు సమంజసం ఇప్పటికైనా దాడికి పాల్పడిన కాంగ్రెస్ కార్యకర్తలను గుర్తించి, చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కుమార్ డిమాండ్ చేసారు..కాంగ్రెస్ చేస్తున్న దాడులకు బిజెపి కార్యకర్తలు భయపడరని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి మరింత తీసుకెళ్లి, ప్రజలకు న్యాయం జరిగే వరకు పోరాడుతామన్నారు.

పర్యావరణ పరిరక్షణ ప్రధానాంశంగా 1,000 మంది పర్యావరణ కార్యకర్తలతో ప్రయాగరాజ్‌లో హరిత మహాకుంభ్

న్యూఢిల్లీ, జనవరి 9:సంస్కృతి, ఆధ్యాత్మికతతో పాటు పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన శక్తిమంతమైన సందేశాన్ని ప్రయాగరాజ్‌లో జరిగే మహాకుంభమేళా తెలియజేసుంది. జనవరి 31న దేశం నలుమూలలకు చెందిన వెయ్యి మందికి పైగా పర్యావరణ, నీటి సంరక్షణ కార్యకర్తలను ఈ నగరానికి చేర్చి హరిత మహాకుంభ్‌ను నిర్వహిస్తారు. జ్ఞాన మహాకుంభ ? 2081 సిరీస్‌లో భాగంగా ఈ ప్రత్యేకమైన కార్యక్రమాన్ని ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ప్రధాన పోషకుడుగా వ్యవహరిస్తోన్న శిక్షా సంస్కృతి ఉత్థాన్ న్యాస్ నిర్వహిస్తోంది.

హరిత మహాకుంభ్‌లో భాగంగా ప్రకృతి, పర్యావరణం, నీరు, స్వచ్ఛతకు సంబంధించిన అంశాలపై జాతీయ స్థాయి చర్చలు జరుగుతాయి. ప్రకృతికి సంబంధించిన అయిదు అంశాల మధ్య సమతౌల్యాన్ని పరిరక్షించడంలో తమకు ఎదురైన అనుభవాలను, ఈ విషయంలో ఎదుర్కొంటున్న సవాళ్లను పరిష్కరించేందుకు తమ ఆలోచనలను నిపుణులు పంచుకుంటారు. అలాగే, పర్యావరణ పరిరక్షణ, శుభ్రత విషయంలో మహాకుంభ సందర్శకులకు అవగాహన పెంచే మార్గాలు, చేపట్టాల్సిన ప్రచారాలపై చర్చిస్తారు.

పరిశుభ్రమైన మహాకుంభ లక్ష్యాన్ని సాధించేందుకు ప్రభుత్వ సంస్థలు, ప్రజా ప్రతినిధులు, స్థానిక పౌరులు సమష్టిగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కృషి చేస్తున్నారు. దీనిలో భాగంగానే ప్రయాగరాజ్‌లో పారిశుద్ధ్యాన్ని, ప్రజల్లో అవగాహనను పెంపొందించేందుకు, సమాజ భాగస్వామ్యాన్ని ఆకర్షించేందుకు ఈ రోజు స్వచ్ఛతా రథ యాత్రను ప్రారంభించారు.

మహాకుంభమేళాకు హాజరయ్యే భక్తులు, పర్యాటకులకు ప్రయాగరాజ్ పరిశుభ్రతా స్ఫూర్తి ప్రతిబింబించేలా స్వచ్ఛతా రథయాత్రను ప్రారంభించారు. మహాకుంభనగర్‌కు ఈ నగరం ద్వారానే చేరుకోవాల్సి ఉంటుంది. కాబట్టి ఈ మహోత్సవానికి వచ్చే లక్షలాది మంది సందర్శకులకు పరిశుభ్రమైన వాతావరణాన్ని అందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ప్రయాగరాజ్‌ను పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా, క్రమశిక్షణగా ఉంచేందుకు ఉద్దేశించిన ఈ కార్యక్రమాన్ని 'జన జాగరణ యాత్ర'గా నగర మేయర్ శ్రీ ఉమేష్ చంద్ర గణేష్ కేసర్వాణి అభివర్ణించారు. పౌరులు బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయకుండా, చెత్తబుట్టలను ఉపయోగించాలని, ఒక్కసారి వాడి పారేసే ప్లాస్టిక్ వాడకాన్ని మానుకోవాలని పౌరులను కోరారు. ఈ కార్యక్రమానికి స్థానికుల మద్దతు తెలియజేయడంతో పాటు చాలామంది ఉత్సాహంగా పాల్గొన్నారు.

రథంతో పాటు వీధి నాటక కళాకారులు వివిధ రంగుల్లో ఉన్న చెత్త బుట్టలను ప్రదర్శించారు. తడి, పొడి చెత్తకు వేర్వేరు బుట్టలను ఉపయోగించడం ద్వారా సరైన పద్ధతిలో వ్యర్థాలను విభజించడంపై అవగాహన కల్పించారు. మహాకుంభ సమయం

ఐఎల్ఎల్, ఎస్ఏఆర్ఐ తనిఖీ ప్రక్రియను బలోపేతం చేసి, సమీక్షిస్తూ ఉండాల్సిందిగా రాష్ట్రాలకు ఆదేశాలు

న్యూఢిల్లీ, జనవరి 9:హ్యూమన్ మెటాన్యూమోవైరస్ (హెచ్ఎంపీవీ) కేసులు చైనాలో పెచ్చుపెరుగుతున్నట్లు ప్రసార మాధ్యమాల్లో వస్తున్న కథనాలను దృష్టిలో పెట్టుకొని, భారత్‌లో ఆ తరహా కేసుల గురించే కాకుండా మన దేశ పౌరుల్లో శ్వాసక్రియ సంబంధిత అనారోగ్య స్థితిగతులు ప్రస్తుతం ఏ స్థాయిలలో ఉన్నాయో కూడా తెలుసుకోవడానికి కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ కార్యదర్శి పుణ్య సలిల శ్రీవాస్తవ అధ్యక్షతన ఒక సమీక్ష సమావేశాన్ని దృశ్య మాధ్యమం వేదికగా నిన్న నిర్వహించారు. ఈ సమావేశంలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ హెల్త్ రిసర్చ్ (డీహెచ్ఆర్) కార్యదర్శి డాక్టర్ రాజీవ్ బహల్, డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ (డీజీహెచ్ఎస్)కు చెందిన డాక్టర్ ప్రొఫెసర్ అతుల్ గోయల్, రాష్ట్రాల ఆరోగ్య కార్యదర్శులు, అధికారులతోపాటు నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ (ఎన్‌సీడీసీ), ఇంటిగ్రేటెడ్ డిసీజ్ సర్వేలెన్స్ ప్రాజెక్టు (ఐడీఎస్‌పీ), ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రిసర్చ్ (ఐసీఎంఆర్), నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ (ఎన్ఐవీ), ఐడీఎస్‌పీకి చెందిన రాష్ట్ర నిఘా విభాగాల నిపుణులు పాల్గొన్నారు.

ఐడీఎస్‌పీ ఇస్తున్న సమాచారాన్ని బట్టి చూస్తే, దేశవ్యాప్తంగా ఇన్‌ఫ్లుయెంజా-లైక్ ఇల్‌నెస్ (ఐఎల్ఐ), సివియర్ యాక్యూట్ రెస్పిరేటరీ ఇన్‌ఫెక్షన్స్ (ఎస్ఏఆర్ఐ) లలో ఎలాంటి అసాధారణ పెరుగుదల వివరాలు సూచితం కాలేదన్న సంగతిని ఈ సమావేశంలో పునరుద్ఘాటించారు.

ఐసీఎంఆర్ సెంటినెల్ సర్వేలెన్స్ డేటా కూడా ఇదే విషయాన్ని బలపరచింది.

ప్రపంచంలో 2001 నుంచీ హెచ్ఎంపీవీ ఉనికి ఉందని, దీనిపై ప్రజలు ఆందోళన చెందాల్సిన పనిలేదని కేంద్ర ఆరోగ్య కార్యదర్శి స్పష్టంచేశారు. ఐఎల్ఐ, ఎస్ఏఆర్ఐ నిఘాను పటిష్టం చేయాల్సిందిగాను, సమీక్షలు నిర్వహిస్తూ ఉండాల్సిందిగాను రాష్ట్రాలకు ఆమె సూచన చేశారు. సాధారణంగా చలికాలంలో శ్వాస సంబంధిత రుగ్మతలు అధికంగా నమోదు అవుతూ ఉంటాయని ఆమె పునరుద్ఘాటించారు. శ్వాసక్రియ సంబంధిత రోగుల కేసులు పెరిగే పక్షంలో వాటిని దీటుగా ఎదుర్కొని పరిష్కరించడానికి దేశం సకల ఏర్పాట్లతో సన్నద్ధంగా ఉందని కూడా ఆమె తెలిపారు.

హ్యూమన్ మెటాన్యుమోవైరస్ (హెచ్ఎంపీవీ) అనేక శ్వాసక్రియ సంబంధిత వైరస్‌లలో ఒకటి. ఇది ముఖ్యంగా శీతాకాలంలోనూ, చలికాలానికి ఎండకాలానికీ మధ్య వచ్చే వసంత రుతువు ఆరంభ సమయంలోనూ అన్ని వయోవర్గాల వారిలో అంటురోగాల్ని కలగజేస్తుంటుంది. ఈ వైరస్ సోకడం సాధారణంగా తేలికగా ఉండి, చాలావరకు కేసులు వాటంతట అవే చక్కబడతాయి. ఐసీఎంఆర్, వైరల్ రిసర్చ్ అండ్ డయాగ్నోస్టిక్ లేబొరేటరీ (వీఆర్‌డీఎల్)లలో చాలినంత రోగనిదాన నదుపాయాలు అందుబాటులో ఉన్నాయని సమావేశంలో అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.

వైరస్ సంక్రమించకుండా చేపట్టతగిన నివారక చర్యల విషయంలో ఇన్ఫర్మేషన్-ఎడ్యుకేషన్-కమ్యూనికేషన్ (ఐఈసీ) కార్యక్రమాల్ని విరివిగా చేపట్టి ప్రజల్లో చైతన్యాన్ని పెంచాలని రాష్ట్రాలకు సూచనలు చేశారు. చేతులను తరచుగా సబ్బుతోనూ, నీళ్లతోనూ శుభ్రపరుచుకొంటూ ఉండడం, ప్రజలు వారి చేతులను కడుక్కోకుండానే వారి కళ్లను, ముక్కును, నోటిని తాకకుండా ఉండడం, రోగ లక్షణాలున్న వ్యక్తులకు చాలా దగ్గరగా మసలుకోకుండా జాగ్రత్తపడడం, దగ్గుతున్నప్పుడు లేదా తుమ్ము వచ్చినప్పుడు నోటిని, ముక్కును చేతితో కప్పి ఉంచడం వంటి సులభమైన పనులు చేయాల్సిందిగా ప్రచారం నిర్వహించాలని కూడా విజ్ఞప్తి చేశారు.

న్యూఢిల్లీలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, మాల్దీవుల రక్షణ మంత్రి మహ్మద్ ఘసన్ మౌమున్ ద్వైపాక్షిక చర్చలు

న్యూఢిల్లీ, జనవరి 9:మాల్దీవుల రక్షణ మంత్రి మహ్మద్ ఘసన్ మౌమున్‌తో రక్షణ మంత్రి శ్రీ రాజ్‌నాథ్ సింగ్ ఈ రోజు (జనవరి 8, 2025) న్యూఢిల్లీలో ద్వైపాక్షిక చర్చలు జరిపారు. రక్షణ, భద్రతా సహకారానికి సంబంధించిన ద్వైపాక్షిక అంశాలను సమగ్రంగా సమీక్షించారు. భారత్ - మాల్దీవుల మధ్య సమగ్ర ఆర్థిక, నౌకా వాణిజ్య భద్రతా భాగస్వామ్యానికి సంబంధించిన ఉమ్మడి అంశాలపై కలిసి పనిచేసే విషయంలో నిబద్ధతతో ఉన్నట్టు ఇరు దేశాలూ స్పష్టం చేశాయి.

మాల్దీవుల దేశ ప్రాధాన్యాలకు అనుగుణంగా రక్షణ వ్యవస్థలు, ఆస్తులను సమకూర్చుకోవడంతో సహా భద్రతా సామర్థ్యాలను మెరుగుపరచుకొనేలా ఆ దేశానికి సహకారాన్ని అందించేందుకు భారత్ సంసిద్ధంగా ఉందని రక్షణ మంత్రి తెలియజేశారు. 'పొరుగుదేశాలకు ప్రాధాన్యం' అనే విధానం, సాగర్ (సెక్యూరిటీ అండ్ గ్రోత్ ఫర్ ఆల్ ఇన్ ది రీజియన్) లక్ష్యానికి అనుగుణంగా మాల్దీవులకు ఈ సహకారం లభిస్తుంది. మాల్దీవుల విషయంలో 'మొదట స్పందించే దేశం'గా భారత్ పోషిస్తున్న చరిత్రాత్మక పాత్రను మంత్రి మౌమున్ ప్రశంసించారు. రక్షణ, భద్రతా సిబ్బందికి అత్యాధునిక సామర్థ్యాలు, శిక్షణ అందిస్తున్నందుకు న్యూఢిల్లీకి ధన్యవాదాలు తెలిపారు. మాల్దీవుల ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు భారతదేశం భద్రతా పరికరాలు, వ్యవస్థలను ఆ దేశానికి అందించింది.

మంత్రి మౌమున్ భారత్‌లో మొదటిసారి అధికారికంగా పర్యటిస్తున్నారు. ఇరుపక్షాల మధ్య జరుగుతున్న అత్యున్నత స్థాయి కార్యక్రమాల్లో ఈ పర్యటన ఓ భాగం. రెండు దేశాలతో పాటు హిందూ మహాసముద్ర ప్రాంతంలో పరస్పర ప్రయోజనాల కోసం ద్వైపాక్షిక రక్షణ, భద్రతా సంబంధాలను మరింత బలోపేతం చేసేందుకు ఈ భేటీ అవకాశం కల్పించింది.

బైకు దొంగలు అరెస్ట్..

వరంగల్, జనవరి 9:ద్విచక్ర వాహనాల చోరీకి పాల్పడుతున్న నలుగురు ముఠా సభ్యులను అరెస్టు చేసి, వారి వద్ద నుంచి 6 బైకులను స్వాధీనం చేసుకున్నట్లు హనుమకొండ ఏసీపీ దేవేందర్ రెడ్డి తెలిపారు. గురువారం సుబేదారి పోలీసు స్టేషన్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సుబేదారి ఇన్ స్పెక్టర్ పి.సత్యనారాయణరెడ్డితో కలిసి ఏసీపీ దేవేందర్ రెడ్డి మాట్లాడారు.

గురువారం అదాలత్ సెంటర్ వద్ద సుబేదారి సబ్ ఇన్ స్పెక్టర్ గాలిబ్ తన సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీ చేస్తుండగా.. నలుగురు వ్యక్తులు అనుమానాస్పదంగా వెళ్తుండగా వారిని పట్టుకుని విచారించగా పరకాల మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన ముస్కుల అఖిల్, ముస్కుల అభిరామ్, ముస్కుల సిద్ధార్థ, ముస్కుల మధుసూదన్ అనే యువకులు గత రెండు, మూడు నెలలుగా సుబేదారి, కాకతీయ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రాంనగర్, సాయి నగర్, బాలసముద్రం, భవాని నగర్, నయీమ్ నగర్, అమరావతి నగర్ ప్రాంతాల్లో రాత్రి సమయాల్లో ఇళ్లల్లో ఉన్న ద్విచక్ర వాహనాలను దొంగతనం చేసి వాటిని అమ్మి, వచ్చే డబ్బుతో జల్సాలు చేయాలని నిర్ణయించుకున్నట్లు ఏసీపీ తెలిపారు.

అరెస్టు చేసిన నలుగురు నిందితుల నుండి 4,60,000 విలువగల 6 ద్విచక్ర వాహనాలను, 3 సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకొని రిమాండ్ కు తరలించారు. నిందితులను పట్టుకొని చోరీ సొత్తును స్వాధీనం చేసుకోవడంలో ప్రతిభ కనబరిచిన సుబేదారి సర్కిల్ ఇన్ స్పెక్టర్ పి.సత్యనారాయణ రెడ్డి, ఇన్ స్పెక్టర్ గాలిబ్, ఏఎస్ఐ పాపయ్య, హెడ్ కానిస్టేబుల్ రోషన్ అలీ, కానిస్టేబుల్ అఖిల్ తో పాటు ఇతర పోలీస్ సిబ్బందిని ఏసీపీ దేవేందర్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై లు రామారావు, ఫణి, ఘాలిబ్ లు పాల్గొన్నారు.

బాధ్యతాయుత ఏఐ సాంకేతికతను అభివృద్ధి పరిచేందుకు, దేశంలో 'ఏఐ సేఫ్టీ ఇనిస్టిట్యూట్' స్థాపనకు దన్నుగా నిలవనున్న భాగస్వామ్యం

డిజిటల్ ఇండియా కార్పొరేషన్ లో స్వతంత్ర ప్రతిపత్తి గల వ్యాపార విభాగమైన ఇండియా ఏఐ, దేశంలో కృత్రిమ మేధ అమలు, అభివృద్ధి కోసం మైక్రోసాఫ్ట్ సంస్థతో చేతులు కలిపింది. ఈ వ్యూహాత్మక భాగస్వామ్యం ఇండియా ఏఐ మిషన్ మౌలిక లక్ష్యాలకు అనుగుణంగా ఉంది.

'ఇండియా ఏఐ' భాగస్వామ్యంతో మైక్రోసాఫ్ట్ సంస్థ 2026 సంవత్సరానికల్లా విద్యార్థులు, విద్యావేత్తలు, అభివృద్ధి కారకులు, ప్రభుత్వ అధికారులు, మహిళా పారిశ్రామికవేత్తలు సహా 5,00,000 మందికి కృత్రిమ మేధలో శిక్షణనిస్తుంది.

"ఏఐ క్యాటలిస్ట్" పేరిట ఉన్నత ప్రమాణాల సంస్థ ఏర్పాటు ద్వారా 2,3వ శ్రేణి నగరాల్లో గ్రామీణ ఏఐ సృజనకు ఊతం... హ్యాకథాన్లు, బృందాల ఏర్పాటు, ఏఐ విపణుల ఏర్పాటు ద్వారా 1,00,000 ఏఐ సృజనకారులు, ఆవిష్కర్తలకు నైపుణ్య శిక్షణ

10 రాష్ట్రాల్లోని 20 జాతీయ నైపుణ్య శిక్షణ సంస్థలు ? ఎన్నెస్టీఐ, ఎన్ఐఈఎల్ఐటీ ల్లో ఏఐ ప్రొడక్టివిటీ ల్యాబ్ ల ఏర్పాటు... 200 ఐటీఐ (పారిశ్రామిక శిక్షణా కేంద్రాలు) ల్లో 'ఏఐ ప్రాథమిక కోర్సుల' ద్వారా 20,000 మంది ఉపాధ్యాయులకు, 1,00,000 మంది విద్యార్థులకు శిక్షణ మైక్రోసాఫ్ట్ పరిశోధనల లబ్ధి పొందుతూ కీలక రంగాల్లో ఏఐ-ఆధారిత పరిష్కారాలను అందించడం ద్వారా మేం భారత ఏఐ పర్యావరణ వ్యవస్థను అభివృద్ధి పరుస్తున్నాం. ఈ భాగస్వామ్యం సేవలు అందని సమూహాలకు సాధికారతను కల్పించడం ద్వారా సమ్మిళిత స్ఫూర్తికి ప్రాధాన్యాన్ని ఇస్తుంది. నైతిక ఏఐ పద్ధతులను ప్రోత్సహించడమే కాక ఆర్థిక వృద్ధిని వేగవంతం చేసేందుకు అంకుర పరిశ్రమలకు మద్దతునిస్తుంది.

భారతదేశాన్ని గ్లోబల్ ఏఐ లీడర్‌గా నిలిపేందుకు, అందరికీ సమాన అవకాశాలు లభించే నిష్పక్షపాత సుస్థిర భవిష్యత్తును సృష్టించేందుకు మేం కలిసి పనిచేస్తాం" అన్నారు.

'ఏఐ-ఫస్ట్' దేశంగా గుర్తింపు పొందేందుకు భారత్ కృషి

మైక్రోసాఫ్ట్ ఇండియా, సౌత్ ఏషియా ప్రాంత అధ్యక్షుడు పునీత్ చందోక్ మాట్లాడుతూ, "దేశంలో కృత్రిమ మేధను, కొత్తగా ఆవిర్భవిస్తున్న సాంకేతికతలను అభివృద్ధి చేసేందుకు ఇండియా ఏఐతో కలిసి పనిచేయడం మాకు గర్వకారణం. ఏఐ-ఫస్ట్ దేశంగా నిలవాలన్న భారత్ ఆశయానికి మైక్రోసాఫ్ట్ సంపూర్ణ మద్దతునిస్తోంది.. ఈ భాగస్వామ్యం మా నిబద్ధతకు నిదర్శనంగా నిలుస్తోంది. 5,00,000 మందికి నైపుణ్య శిక్షణ, ఏఐ సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్‌ని స్థాపన, ఏఐ ప్రోడక్టివిటీ ల్యాబ్‌ల ఏర్పాటు ద్వారా కృత్రిమ మేధను అందరికీ అందుబాటులోకి తీసుకురావడం, సమూహాలకు సాధికారత కల్పించడం, గ్రామీణ, వెనుకబడిన ప్రాంతాల్లో ఆవిష్కరణలను ప్రోత్సహించడం మా లక్ష్యాలు. ఇండియా ఏఐ తో కలిసి, కృత్రిమ మేధ వినియోగాన్ని వేగవంతం చేయడం ద్వారా అందరికీ సుస్థిర భవిష్యత్తును అందించేందుకు మేం కట్టుబడి ఉన్నాం" అని అన్నారు.

సమ్మిళిత అభివృద్ధి, ఆర్థిక పరివర్తన సాధనలో ఏఐ సామర్థ్యాన్ని వినియోగించుకోవాలన్న ఇండియా ఏఐ, మైక్రోసాఫ్ట్ లక్ష్యానికి ఈ సహకారం తార్కాణంగా నిలుస్తోంది. నైపుణ్యం, ఆవిష్కరణలు, డేటాసెట్‌లు, బాధ్యతాయుతమైన ఏఐ వినియోగం వంటి అంశాలకు ప్రాధాన్యాన్ని ఇవ్వడం ద్వారా ఈ భాగస్వామ్యం పౌరుల స్థాయి సవాళ్లను పరిష్కరించడం, పారిశ్రామిక స్ఫూర్తిని ప్రోత్సహించడం, దేశంలో బలమైన ఏఐ పర్యావరణ వ్యవస్థను నిర్మించడం లక్ష్యాలుగా పెట్టుకుంది. ఏఐ సృజనాత్మకత, అమలుల ద్వారా సమ్మిళిత, సుస్థిరమైన వృద్ధిని సాధించి, ఏఐ రంగంలో భారతదేశాన్ని అగ్రగామి దేశంగా నిలపాలని ఈ రెండు సంస్థల భాగస్వామ్యం లక్ష్యంగా పెట్టుకుంది.

అగ్రగామిగా నిలపాలన్న లక్ష్యం

దేశానికి సృజనాత్మక సహకారం ఎంత కీలకమో ఇండియా ఏఐ మిషన్ సీఈఓ, శ్రీ అభిషేక్ సింగ్ తెలియజేస్తూ, "ఏఐ ని వినియోగిస్తూ తయారయ్యే అప్లికేషన్‌ల రూపకల్పనలో దేశాన్ని అగ్రస్థానంలో నిలిపే కీలక అంశాలను గుర్తించేందుకు భారత ప్రభుత్వం ఇండియా ఏఐ మిషన్‌ను అమలు చేస్తోంది. పరిశ్రమలు, విద్యాసంస్థల మధ్య భాగస్వామ్యాన్ని రూపొందించడంపై ఈ వ్యూహం దృష్టి పెడుతుంది. ఈ దిశగా మైక్రోసాఫ్ట్, ఇండియా ఏఐ మిషన్ ల మధ్య సహకారం నైపుణ్యం, సృజనశీలత, బాధ్యతాయుతమైన ఏఐ అభివృద్ధిపై దృష్టి సారిస్తోంది. 5,00,000 మందికి శిక్షణను అందించడం, ఏఐ సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ ద్వారా ఆవిష్కరణలను ప్రోత్సహించడం, కీలక రంగాల్లో ఏఐ-ఆధారిత పరిష్కారాలను అందించడం ద్వారా మేం భారత ఏఐ పర్యావరణ వ్యవస్థను అభివృద్ధి పరుస్తున్నాం. ఈ భాగస్వామ్యం సేవలు అందని సమూహాలకు సాధికారతను కల్పించడం ద్వారా సమ్మిళిత స్ఫూర్తికి ప్రాధాన్యాన్ని ఇస్తుంది. నైతిక ఏఐ పద్ధతులను ప్రోత్సహించడమే కాక ఆర్థిక వృద్ధిని వేగవంతం చేసేందుకు అంకుర పరిశ్రమలకు మద్దతునిస్తుంది.

తెలుగులో మాట్లాడని వారికి ఓటేయొద్దు

-మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు కీలక వ్యాఖ్యలు

అమరావతి జనవరి 9 (ఎఎన్ఐ ప్రెస్ న్యూస్):: తెలుగులో మాట్లాడని వారికి ఓటేయొద్దని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. తెలుగులో పాలించిన ప్రభుత్వాలను ఇంటికి సాగనంపాలని సూచించారు.తూర్పు గోదావరి జిల్లా రాజానగరంలోని గోదావరి గ్లోబల్ వర్సిటీ వేదికగా జరుగుతున్న రెండవ ప్రపంచ మహాసభల్లో ఆయన మాట్లాడారు. తెలుగు భాషను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. తెలుగు కేవలం ఆంధ్రప్రదేశ్, తెలంగాణకు సంబంధించినదే కాదని పేర్కొన్నారు. ప్రాథమిక విద్య మాతృభాషలోనే జరుగాలని, సినిమా సంబషణలు తెలుగులో ఉండాలని అన్నారు. ఆంగ్లంలో మాట్లాడకపోతే నామోషీ అన్న భావన సరికాదని పేర్కొన్నారు.అమ్మ భాషను మరిచిపోతే అమ్మను కూడా మరిచిపోయినట్టేనని తెలిపారు. ఇంగ్లిష్ భాష వాడుతూ తెలుగు భాషను దిగజారుస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇతర రాష్ట్రాల నుంచి తెలుగు రాష్ట్రాలకు వచ్చి తెలుగు మాట్లాడుతున్నారని, మన భాషను మనం ఎందుకు మాట్లాడలేకపోతున్నామని ప్రశ్నించారు.

ఇంటర్ ఫస్టియర్‌లో ఇక మీద పరీక్షలుఉండవు - ఏపీ ఇంటర్ బోర్డు కీలక నిర్ణయం

అమరావతి జనవరి 9 (ఎక్స్ ప్రెస్ న్యూస్);ఏపీ ఇంటర్ బోర్డు కీలక నిర్ణయం తీసుకుంది. ఇంటర్ ఫస్టియర్‌లో ఇక మీద పరీక్షలు ఉండవని ప్రకటించింది. వచ్చే ఏడాది నుంచి ఏపీలో ఇంటర్ ఫస్టియర్ పరీక్షలను తొలగించనున్నట్లు బోర్డు కార్యదర్శి కృతికా శుక్లా వెల్లడించారు.బోర్డు కేవలం సెకండియర్ పరీక్షలను మాత్రమే నిర్వహిస్తుందని తెలిపారు. ఈ అంశంపై విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యావేత్తల నుంచి సలహాలు, సూచనలు స్వీకరిస్తామన్నారు. 2025-26 ఇంటర్ ఫస్టియర్‌లో ఎన్‌సీఈఆర్టీ పాఠ్య పుస్తకాలను ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు. దీంతో నీట్, జేఈఈ వంటి జాతీయస్థాయి పోటీ పరీక్షలకు సులభమవుతుందని అభిప్రాయపడ్డారు. విద్యార్థులపై ఒత్తిడి తొలగించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు

లైంగిక దాడి ఘటనపై సీఎం స్టాలిన్ వ్యాఖ్యలు దురదృష్టకరం

-తమిళనాడు బీజేపీ సహ ఇన్‌చార్జి సుధాకర్ రెడ్డి

హైదరాబాద్ జనవరి 8 (ఎక్స్ ప్రెస్ న్యూస్);అన్నా యూనివర్సిటీ లో లైంగిక దాడి ఘటనపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ అసెంబ్లీ వేదికగా చేసిన వ్యాఖ్యలను అక్కడి బీజేపీ తప్పుపట్టింది. అసెంబ్లీలో సీఎం స్టాలిన్ చేసిన వ్యాఖ్యలు దురదృష్టకరమని తమిళనాడు బీజేపీ సహ ఇన్‌చార్జి సుధాకర్ రెడ్డి వ్యాఖ్యానించారు. నిందితుడు డీఎంకే సభ్యుడు కాదని, కేవలం డీఎంకే సానుభూతిపరుడు మాత్రమేనని సీఎం స్టాలిన్ చెప్పడం దారుణమని అన్నారు.అన్నా యూనివర్సిటీలో విద్యార్థినిపై లైంగిక దాడికి పాల్పడిన నిందితుడు డీఎంకే సభ్యుడు కాదని, కేవలం డీఎంకే సానుభూతిపరుడు మాత్రమేనని సీఎం ఎలా చెప్పగలిగారని సుధాకర్‌రెడ్డి ప్రశ్నించారు. నిందితుడు డీఎంకే సానుభూతిపరుడు కాబట్టే తాము ఘటనపై సీబీఐ దర్యాప్తు కోసం డిమాండ్ చేస్తున్నామని ఆయన చెప్పారు. ఘటనపై సీబీఐతో దర్యాప్తు చేయిస్తే అంతా సవ్యంగా ఉంటుందని అన్నారు.అన్నా యూనివర్సిటీ ఘటనపై ముఖ్యమంత్రి స్టాలిన్ నైతిక బాధ్యతతో స్పందిస్తారని తాము ఆశించామని, కానీ ఆయన స్పందన అందుకు విరుద్ధంగా ఉన్నదని సుధాకర్‌రెడ్డి విమర్శించారు. అన్నా వర్సిటీ అంశంపై సరిగా స్పందించకపోగా గవర్నర్‌పై విమర్శలకు దిగి.. అసలు విషయాన్ని మరుగున పడేసే ప్రయత్నం చేశారని ఆరోపించారు. తాము లైంగిక దాడిపై సీబీఐ దర్యాప్తునకు డిమాండ్ చేస్తున్నామని, లేదంటే సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని అన్నారు.

విద్యుత్తును పొదుపుగా ఉపయోగిస్తూ రేపటి తరానికి అందే విధంగా చూడాలి

-పాలకూర శివయ్య గౌడ్ స్మారక ఫౌండేషన్ చైర్ పర్సన్ పాలకూర మురళి గౌడ్

- జాతీయ స్థిర విద్యుత్తు దినోత్సవం సందర్భంగా విద్యార్థినులకు క్విజ్

చౌటుప్పల్ జనవరి 9 (ఎక్స్ ప్రెస్ న్యూస్); రోజున చౌటుప్పల మండల కేంద్రంలోని పాల కుర్ల శివయ్య గౌడ్ స్మారక ఫౌండేషన్ ఆధ్వర్యంలో కస్తూరిబా బాలికల విద్యాలయం లో జాతీయ స్థిర విద్యుత్తు దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థినులకు క్విజ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మండల విద్యాశాఖ అధికారి గురువా రావుప్రారంభించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులలో ప్రజ్ఞా విశేషాలను అభివృద్ధి పరచుటకు ఈ కార్యక్రమాలు దోహద పడగలదని అన్నారు. ఈ కార్యక్రమానికి పాఠశాల స్పెషల్ ఆఫీసర్ భవాని అధ్యక్షత వహించారు అనంతరం పాలకూర శివయ్య గౌడ్ స్మారక ఫౌండేషన్ చైర్ పర్సన్ పాలకూర మురళి గౌడ్ మాట్లాడుతూ విద్యుత్తును పొదుపుగా ఉపయోగిస్తూ రేపటి తరానికి అందే విధంగా చూడాలని పేర్కొన్నారు. కార్యక్రమ సమాపన ఉత్సవంలో గర్ల్స్ చైల్డ్ ఎంపవర్మెంట్ ఆఫీసర్ రాధ మాట్లాడుతూ విద్యార్థినిలలో ఆత్మవిశ్వాసం జ్ఞాన వికాసం శాస్త్రీయ వికాసం పెంపొందడానికి ఈ క్విజ్ కార్యక్రమాలు ప్రజ్ఞాపాటవ పోటీలు ఉపయోగపడని విద్యార్థినిలకు తెలిపారుఈక్విజ్ కార్యక్రమంలో 36 మంది విద్యార్థినులు పాల్గొన్నారు. క్విజ్ మాస్టర్ గా ప్రముఖ సాహితీవేత్త బ డుగు శ్రీరాములు వ్యవహరించారు. వివిధ అంశాలపై 54 ప్రశ్నలు అడగడం జరిగింది.బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమానికి గర్ల్ చైల్డ్ ఎంపవర్మెంట్ ఆఫీసర్ రాధా నగదుపారితోషికముతో పాటు బహుమతులు అందజేయడం జరిగింది. పాల్గొన్న ప్రతి విద్యార్థినికి వ్యక్తిత్వ వికాస పుస్తకాలు అందజేయడం జరిగింది కార్యక్రమంలో ప్రమీల సునీత వీణ పద్మ అనిత కవిత బి సునీత సల్మా ,జరీనా తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఊర్లో పండ్ల చెట్లు నాటుదాం..పక్కతిని ప్రజలను కాపాడుదాం..

రైతు సంక్షేమ సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కొమ్ము ప్రేమ్ సాగర్ యాదవ్

హైదరాబాద్ జనవరి 8 (ఎక్స్ ప్రెస్ న్యూస్); ప్రతి ఊర్లో పండ్ల చెట్లు నాటుదాం..పక్కతిని ప్రజలను కాపాడుదాం..పక్కతి ప్రసాదించిన పండ్ల చెట్లు ప్రతి ఊర్లో ప్రతి ఇంట్లో ఉండాలని రైతు సంక్షేమ సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కొమ్ము ప్రేమ్ సాగర్ యాదవ్ పిలుపునిచ్చారు.. జనవరి నుండి డిసెంబర్ వరకు వివిధ కాలాల్లో వచ్చే ప్రతి పండ్ల చెట్టు ప్రతి ఊర్లో ఉండాలి ప్రతి పండు ప్రజలు తినాలి ప్రతి పండులో వివిధ రకాల పోషకాలు ఉంటాయి ప్రతి సీజన్లో వచ్చే ప్రతి పండు మనము తిన్నట్లయితే మన ఆరోగ్యము ఎంతో మెరుగుపడుతుందని అన్నారు. సీజన్ వారిగా వచ్చే వ్యాధులు మన దరి చేరవు కావున ప్రతి ఊర్లో పండ్ల చెట్లు పెట్టాలని రైతు సంక్షేమ సేవా సంఘం అహర్నిశలు కృషి చేస్తుందణి తెలిపారు. ఇటు ప్రజలకు పక్కతికి ఎంతో మేలు జరుగుతుందని కొమ్ము ప్రేమ్ సాగర్ యాదవ్ పేర్కొన్నారు అదేవిధంగా అడవులలో కూడా మా సంఘం ద్వారా సీడ్ బాల్స్ తయారు చేసి అడవి సంపద పెద్ద నీకు కూడా మేము కృషి చేస్తున్నాము పర్యావరణ పరిరక్షణకై ప్రతి ఒక్కరు కృషి చేయాలని కొమ్ము ప్రేమ్ సాగర్ యాదవ్ అందరికీ పిలుపునిచ్చారు ఈ మంచి కార్యక్రమానికి ప్రతి ఒక్కరు సహకరిస్తూ సూచనలు కూడా ఇవ్వాలని ప్రతి ఒక్కరి బాధ్యతగా ముందుకు రావాలని వారు పేర్కొన్నారు పర్యావరణ పరిరక్షణకై ప్రతి ఒక్కరి బాధ్యతగా ముందుకు రావాలని రైతు సంక్షేమ సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కొమ్ము ప్రేమ్ సాగర్ యాదవ్ పిలుపునిచ్చారు

తెలంగాణ ఉద్యోగుల సంఘము సెంట్రల్ కమిటీ ఉపాధ్యక్షునిగా ప్రవీణ్ కుమార్

హైదరాబాద్ జనవరి 9 (ఎక్స్ ప్రెస్ న్యూస్); తెలంగాణ ఉద్యోగుల సంఘము సెంట్రల్ కమిటీ ఉపాధ్యక్షునిగా బోరెద ప్రవీణ్ కుమార్ నియమితులైనారు. గురువారం తెలంగాణ ఉద్యోగుల సంఘము కార్యవర్గ సమావేశం రాష్ట్ర అధ్యక్షులు ఎమ్. రవీంద్ర కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశం లో ఈఓచీూాః టెక్నికల్ ఆఫీసర్ బోరెద ప్రవీణ్ కుమార్ ను తెలంగాణా ఉద్యోగుల సంఘము సెంట్రల్ కమిటీ ఉపాధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ఆయనకు నియామక పత్రాని అందజేశారు.ఈ సమావేశంలో గౌరవ చైర్మన్ ఏ. ఎ దామాచారి, ప్రధాన కార్యదర్శి హరీష్ కుమార్ రెడ్డి , పి. కృష్ణా రావు, జి.జాకబ్, ఉపాధ్యక్షులు కిషోర్ కుమార్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు,ఎన్. నర్సింగ్ రావు, , కృష్ణ మూర్తి,పవన్ కుమార్ గౌడ్,తదితరులు హాజరైనారు.

సికింద్రాబాద్ నుంచి చర్లపల్లి రైల్వే టెర్మినల్ కు ప్రతి 10 నిమిషాలకో బస్సు

-చెంగిచెర్ల బస్ డిపో మేనేజర్ కే. కవిత

హైదరాబాద్ జనవరి 9 (ఎక్స్ ప్రెస్ న్యూస్);సికింద్రాబాద్ నుంచి చర్లపల్లి రైల్వే టెర్మినల్ వరకు ప్రతి 10 నిమిషాలకు ఒక బస్సు నడుపుతున్నట్టు ఆర్టీసీ చెంగిచెర్ల డిపో మేనేజర్ కే. కవిత తెలిపారు. నూతనంగా చర్లపల్లి రైల్వే టెర్మినల్ ప్రారంభమైనందున రైల్వే ప్రయాణికులకు రవాణా సౌకర్యం కల్పించేందుకు 10 నిమిషాలకో బస్సు నడుపుతున్నామన్నారు. రూట్ నెంబర్ 250సీ సికింద్రాబాద్ బ్లూసీ పాయింట్ నుంచి ఉదయం 4.30 గంటల నుంచి రాత్రి 10.30 గంటల వరకు వయా హబ్సిగూడ, నాచారం, మల్లాపూర్, హెచ్ పీసీఎల్ మీదుగా ప్లాట్ ఫాం నెంబర్ 1 చర్లపల్లి రైల్వే టెర్మినల్కు, అక్కడి నుంచి సికింద్రాబాద్కు బస్సు సౌకర్యం ఉందని చెప్పారు. చర్లపల్లి రైల్వే టెర్మినల్ నుంచి చెంగిచెర్ల, ఉప్పల్, రామంతాపూర్ మీదుగా బోరబండకు ప్రతి రోజు 40 నిమిషాలకు ఒక్క బస్సు కొత్తగా ప్రారంభించినట్టు చెప్పారు. సంక్రాంతి పర్వదినం సందర్భంగా అదనంగా నడిపే ప్రత్యేక రైళ్లలో ప్రయాణించే ప్రయాణికుల కోసం ప్రతి రోజు ఉదయం, సాయంత్రం, రాత్రి వేళలో ఉప్పల్ నుంచి ప్లాట్ ఫాం నెంబర్-9 చర్లపల

టిజిఐఐసి చైర్మన్ తూర్పునిర్మల జయప్రకాశ్ రెడ్డితో కోవూరి భేటి

హైదరాబాద్ జనవరి 9 (ఎక్స్ ప్రెస్ న్యూస్);హైదరాబాద్ తెలంగాణ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ కార్యాలయంలో తెలంగాణ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ తూర్పునిర్మల జయప్రకాశ్ రెడ్డిని కాంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఎంపీ న్యాయవాది కోవూరిసత్యనారాయణ గౌడ్ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంలో తెలంగాణ నాలుగు కోట్ల ప్రజానీకాన్ని దృష్టిలో ఉంచుకొని స్వాతంత్ర మరయోధుల ఆశయాలను నెరవేర్చుటలో భాగంగా తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి సాధించుటకై పలు కీలకమైన విషయాలను తెలంగాణ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ తూర్పునిర్మల జయప్రకాశ్ రెడ్డి తో చర్చించడం జరిగిందని కోవూరినత్యనారాయణ గౌడ్ తెలిపారు.అదేవిధంగా తెలంగాణ గౌరవనీయులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జయప్రకాష్ రెడ్డి కి, అదేవిధంగా తెలంగాణ కాంగ్రెస్ పార్టీ మంత్రులకు, ఎమ్మెల్యేలకు మరియు నాయకులకు ప్రత్యేకంగా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా మెదక్ కాంటెస్టెడ్ ఎంపీ జి సాయ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి, పిరమిడ్ ధ్యాన ప్రచారకులు దత్తు మాస్టర్, పీపుల్స్ ఫోరమ్ ఆఫ్ ఇండియా చైర్పర్సన్ నిర్మల రాణి మరియు వివిధ జిల్లాల ప్రముఖులు పాల్గొన్నారు.

ఏసీబీకి చిక్కిన మైనార్టీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్

ఇల్లెందు, జనవరి 9 : ఓ కాంట్రాక్టు ఉపాధ్యాయురాలు నుంచి లంచం తీసుకుంటూ ప్రిన్సిపాల్ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డాడు. ఈ ఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లెందు మైనార్టీ గురుకుల పాఠశాలలో గురువారం చోటు చేసుకుంది. ఏసీబీ అధికారుల కథనం ప్రకారం.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లెందు పట్టణంలోని మైనార్టీ గురుకుల పాఠశాలలో ఆగస్టు నుంచి కాంట్రాక్టు తెలుగు టీచర్‌గా సంధ్యారాణి పనిచేస్తున్నది. ఆమెకు సంబంధించి నాలుగు నెలల జీతం బిల్లు చెల్లించడానికి ఆ పాఠశాల ప్రిన్సిపాల్ భీమనపల్లి కృష్ణ రూ. 10 వేలు డిమాండ్ చేశాడు. దీంతో మొదటగా రూ. 2 వేలు ఇస్తానని ఒప్పుకున్న సంధ్యారాణి తర్వాత ఏసీబీ అధికారులను ఆశ్రయించింది. వారు పన్నిన పథకం ప్రకారం గురువారం ఉదయం ప్రిన్సిపాల్ కృష్ణకు ఉపాధ్యాయురాలు రూ.2 వేలు లంచం ఇవ్వగా.. ఆ డబ్బులు అటెండర్ రామకృష్ణకు ఇవ్వాలని సూచించాడు. దీంతో అప్పటికే అక్కడ మాటువేసిన ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ప్రిన్సిపాల్ కృష్ణ, అటెండర్ రామకృష్ణపై కేసు నమోదు చేసినట్లు ఏసీబీ డీఎస్పీ రమేశ్ తెలిపారు.

ఎంఓయూ పనితీరులో 'ఇరెడా'కు వరుసగా నాలుగో ఏడాదీ అత్యుత్తమ రేటింగ్

న్యూఢిల్లీ, జనవరి 9:ఇండియన్ రిన్యూవబుల్ ఎనర్జి డెవలప్‌మెంట్ ఏజెన్సీ (ఐఆర్ఈడీఏ.. 'ఇరెడా') ఆర్థిక సంవత్సరం 2023-24కు నూతన, పునరుత్పాదక ఇంధన మంత్రిత్వ శాఖతో కలసి సంతకాలు చేసిన ఎంఓయూ పనితీరుకు సంబంధించి 98.24 (లేదా 98) స్కోరుతో అత్యుత్తమ రేటింగును సాధించింది. ఇరెడా అత్యుత్తమ రేటింగును సాధించడం ఇది వరుసగా నాలుగో సారి.

ఇది నిర్వహణ పరంగా నైపుణ్యతకూ, నాణ్యతా ప్రమాణాలతో కూడిన కార్పొరేట్ పాలనకూ ఈ సంస్థ కట్టుబడి ఉండటాన్ని సూచిస్తోంది.

గత మూడు సంవత్సరాల్లోనూ, ఇరెడా నిరంతరాయంగా అసాధారణ ఫలితాలను నమోదు చేసింది. ఈ సంస్థ 2022-23 ఆర్థిక సంవత్సరం లో 93.50 స్కోరుతోనూ, 2021-22 లో 96.54 స్కోరుతోనూ, 2020-21 లో 96.93 స్కోరుతోనూ అత్యుత్తమ రేటింగును సొంతం చేసుకొంది.

ఈ విధమైన గణాంకాలు భారతదేశం పునరుత్పాదక ఇంధన రంగంలో పెట్టుకొన్న లక్ష్యాలను నెరవేర్చుకోవడంలో ఇరెడా సంస్థ అంకితభావాన్ని స్పష్టం చేస్తున్నాయి.

ఈ కార్యసాధనను గురించి ఇరెడా సీఎమ్‌డీ శ్రీ ప్రదీప్ కుమార్ దాస్ మాట్లాడుతూ "వరుసగా నాలుగో ఏడాదీ 'అత్యుత్తమ రేటింగును సంపాదించుకోవడం 'ఇరెడా'కు చెప్పుకోదగ్గ విజయం.

ఇది మా ఉద్యోగుల అలుపెరుగని ప్రయత్నాలనూ, మా ఆసక్తిదారుల అచంచల విశ్వాసాన్నీ, కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకత్వాన్నీ ప్రతిబింబిస్తోంది. ఈ విజయానికి తోడ్పడ్డ వారందరికీ నేను నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. భారతదేశం గ్రీన్ ఎనర్జీ కి మళ్లే ప్రక్రియను వేగవంతం చేయడానికీ, పునరుత్పాదక ఇంధన రంగంలో మన దేశం పెట్టుకొన్న లక్ష్యాలను సాధించడానికీ మేమంతా కలిసికట్టుగా కట్టుబడి ఉన్నాం" అని అన్నారు.

తమకు మద్దతు అందించిన నూతన, పునరుత్పాదక ఇంధనం, వినియోగదారు వ్యవహారాలు, ఆహారం-ప్రజా పంపిణీ శాఖ కేంద్ర మంత్రి శ్రీ ప్రహ్లాద్ జోషీకి, విద్యుత్తు, నూతన, పునరుత్పాదక ఇంధన శాఖ సహాయ మంత్రి శ్రీ శ్రీపద్ నాయక్, నూతన, పునరుత్పాదక ఇంధన శాఖ (ఎంఎన్ఆర్ఈ) కార్యదర్శి శ్రీ ప్రశాంత్ కుమార్ సింగ్, మంత్రిత్వ శాఖలోని ఇతర సీనియర్ అధికారులు, బోర్డు డైరెక్టర్లకు ఇరెడా సీఎమ్‌డీ కృతజ్ఞతలను వ్యక్తం చేశారు.

తొక్కిసలాట బాధితులకు పవన్ కల్యాణ్ పరామర్శ

తిరుపతి, జనవరి 9: తిరుపతిలో తొక్కిసలాట జరిగిన ప్రమాద ప్రదేశాన్ని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పరిశీలించారు.. నేటి మధ్యాహ్నం విజయవాడ నుంచి విమానంలో తిరుపతికి చేరుకున్న ఆయన నేరుగా బైరాగిపట్టెడ పద్మావతీ పార్క్ వెళ్లి అక్కడ ఉన్న వైకుంఠ ద్వార దర్శనం టోకెన్ జారీ కేంద్రం వద్ద తొక్కిసలాట జరిగిన ప్రాంతాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు.

ప్రమాదం జరిగిన తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, చిత్తూరు జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు, డీఎస్పీ చెంచుబాబులతో మాట్లాడారు. భక్తులను క్యూలైన్లలోకి ఒకేసారి ఎందుకు వదిలారు? అధికారులను ప్రశ్నించారు పవన్. హైవేకు దగ్గరగా ఉండటంతో భక్తులు పద్మావతీ పార్కుకు భారీగా వచ్చారని తెలిపారు..

అనంతరం ఆయన తిరుపతి స్విమ్స్ , రుయా ఆసుపత్రికి వెళ్లి క్షతగాత్రులను పరామర్శించారు. భాదితుల క్షేమ సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు.. వారిని అన్ని విధాల ఆదుకుంటామని పవన్ వారికి హామీ ఇచ్చారు.

భవిష్యత్తు అవసరాలకు తగినట్టు సంసిద్ధమవుతున్న రైల్వేలు...

న్యూఢిల్లీ, జనవరి 9:కోట్లాది భారతీయులకు అతి తక్కువ ఖర్చుతో సురక్షితమైన, వేగవంతమైన, అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో కూడిన సేవలను అందించడమంటే మాటలు కాదు. అయినప్పటికీ, భౌగోళిక, సాంస్కృతిక, సామాజిక, ఆర్థికపరంగా వైవిధ్యమైన భారత దేశ ప్రజలకు అత్యుత్తమ సేవలందించేందుకు రైల్వే వ్యవస్థ అకుంఠిత దీక్షతో భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా సంసిద్ధమవుతోంది. తదనుగుణంగా ప్రస్తుత ఆర్థిక సంవత్సర తొలి తొమ్మిది నెలల, 4 రోజుల కాలంలో బడ్జెట్ కేటాయింపుల్లో 76 శాతాన్ని ఈ దిశగా ఖర్చు చేసింది. జనవరి 5వ తేదీ వరకూ సిద్ధమైన వ్యయ నివేదికను పరిశీలిస్తే సామర్థ్య పెంపు ప్రాజెక్టులపై సంస్థ భారీ పెట్టుబడులు పెట్టిందని, తద్వారా దేశంలో అంతర్జాతీయ స్థాయి సేవలను అందించాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతోందని స్పష్టమవుతోంది.

గత దశాబ్దంగా చేపట్టిన నియమానుసార మూలధన వ్యయం ఫలితాలను 136 వందే భారత్ రైళ్లు, 97 శాతం మేర బ్రాడ్ గేజ్ విద్యుదీకరణ, కొత్త లైన్ల ఏర్పాటు, గేజ్ మార్పిడి, పట్టాల డబ్లింగ్, రవాణా సౌకర్యాల కల్పన, ప్రభుత్వరంగ సంస్థలు, మెట్రో సేవల్లో పెట్టుబడులు తదితరాల్లో గమనించవచ్చు. దాంతో కోట్లాది భారతీయులకు అతి తక్కువ ఖర్చుతో మరింత వేగవంతమైన, సురక్షితమైన, ప్రపంచస్థాయి సేవలు అందుబాటులోకి వచ్చాయి. వందే భారత్ స్లీపర్ రైళ్ళు వేగం, భద్రతాపరమైన పరీక్షల అంకానికి చేరుకోవడంతో, ప్రయాణికులకు అతి త్వరలో దూర ప్రయాణాల్లో కూడా ప్రపంచ స్థాయి సేవలు అందుబాటులోకి వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇది ప్రయాణికులకు ముందుపెన్నడూ ఎరుగని అత్యున్నత ప్రమాణాల సేవలను అందుబాటులోకి తెస్తుంది. ఆధునికీకరణ దిశగా భారతీయ రైల్వేల్లో చోటుచేసుకున్న ఈ మార్పును గమనిస్తే వికసిత్ భారత్ దార్శనిక లక్ష్యాలు, ఆ లక్ష్యాల శీఘ్రతర అమలు కారణాలుగా కనిపిస్తాయి.

భౌగోళిక, సాంస్కృతిక, భాషాపరమైన వ్యత్యాసాలు కలిగిన సువిశాలమైన దేశానికి అనువైన సేవలను అందించడంలో ఎన్నో సవాళ్ళు ఎదురైనప్పటికీ, మెరుగైన అనుసంధానంతో కూడిన నవీన భారతదేశం దిశగా రైల్వేలు పరివార్తనాత్మక పాలన లక్ష్యాన్ని అమల్లో పెడుతున్నాయి. ఈ దిశగా మౌలిక సదుపాయాలు, ఆధునిక సాంకేతికత, అనుకూల పద్ధతులపై వ్యయం చేస్తూ సమ్మిళిత భారత దేశం దిశగా రైల్వేలు కృషి చేస్తున్నాయి. నేడు నాటిన విత్తనాలు రేపటి తరానికి ఫలాలను అందించగలవన్న ఆదర్శంతో రైల్వేలు అడుగులు వేస్తున్నాయి. అయితే ఎన్నో సంక్లిష్టతలకు ఆలవాలమైన దేశానికి ప్రస్తుత సేవల భారమే కాక, భవిష్యత్తు అవసరాల కోసం కూడా పెట్టుబడులు పెట్టడం సామాన్యమైన విషయం కాదు. కాగా, నూతన సంవత్సరం తొలి నాలుగు రోజుల్లో రూ.1198 కోట్ల రూపాయలను మూలధన వ్యయానికై ఖర్చు చేసిన రైల్వేలు, మరో మూడు మాసాలు మిగిలి ఉండగానే ఈ ఆర్థిక సంవత్సరంలోని కేటాయింపుల్లో 76 శాతాన్ని ఖర్చు చేసింది.

2024-25 బడ్జెట్ అంచనాల్లో రైల్వేల మూలధన వ్యయం 2,65,200 కోట్లుగా ఉండగా, స్థూల బడ్జెట్ మద్దతు రూ.2,52,200 కోట్లుగా ఉంది. అందులో ఇప్పటికే రూ.1,92,446 కోట్లను ఖర్చు చేశారు. రోలింగ్ స్టాక్ (వివిధ రకాలైన రైల్వే వాహనాలు) కోసం, బడ్జెట్ కేటాయింపు రూ. 50,903 కోట్లుగా నిర్ధారించారు.

రోలింగ్ స్టాక్ కోసం కేటాయించిన సొమ్ములో రూ.40,367 కోట్లను- అనగా 79 శాతం వ్యయమయ్యింది. ఇక భద్రతావరమైన వనులకు కేటాయించిన రూ. 34,412 కోట్లలో, రూ. 28,281 కోట్లు, అనగా 82 శాతం ఖర్చు చేశారు. దేశంలోని ఒక మూల నుంచీ మరో మూలకు రోజుకి సగటున 2.3 కోట్ల మందిని, తక్కువ ఖర్చుతో చేరవేసే భారతీయ రైల్వే సంస్థను ప్రపంచస్థాయి సంస్థగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం సంకల్పించింది. అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్న రైల్వే సంస్థ, పొరులు చెల్లించిన పన్నులను మూలధన వ్యయానికై వెచ్చిస్తూ, అత్యాధునిక సౌకర్యాలతో సంస్థను పరిపుష్టం చేస్తోంది. భవిష్యత్తు తరాలకు ప్రయోజనకరంగా ఉండే ఈ సౌకర్యాలు రైల్వేలను భవిష్యత్తు అవసరాలకు సిద్ధం చేస్తున్నాయి. వికసిత్ భారత్ లక్ష్యాలను అందుకునే దిశగా రైల్వేల నిబద్ధతను చాటుతాయి.

బీఈ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌ను ప్రారంభించిన దాట్ల ఫౌండేషన్

హైదరాబాద్, జనవరి 9:గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, తెలంగాణ సర్కార్ అనుసంధానంతో.. డాక్టర్ విజయ్‌కుమార్ దాట్ల ఫౌండేషన్, బయోలాజికల్ ఈ లిమిటెడ్ సంస్థ కలిసి.. నగరంలోని బొల్లారంలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌ను ప్రారంభించింది. నిరుద్యోగ యువతతో పాటు ఇతరుల్లో నైపుణ్యాభివృద్ధి లక్ష్యంగా స్కిల్ సెంటర్ పనిచేయనున్నది. ఈ నైపుణ్య శిక్షణా కేంద్రంలో పరిశ్రమల సంబంధిత శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తారు. సమగ్రమైన జీవనోపాధి కల్పించే రీతిలో వ్యక్తులను తీర్చిదిద్దనున్నారు.

ఫార్మా, టైలరింగ్, ఫ్యాషన్ డిజైన్, బ్యూటీ అండ్ వెల్‌నెస్, డిజిటల్ కమ్యూనికేష, రిటేలింగ్ లాంటి రంగాల్లో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ శిక్షణ ఇవ్వనున్నది. స్థానిక యువత శిక్షణ కోసం తమ పేర్లను నమోదు చేసుకోవచ్చు. ప్రతి శిక్షణా కార్యక్రమం మూడు నెలల పాటు ఉంటుంది.శిక్షణ పొందిన, సర్టిఫైడ్ ఇన్‌స్ట్రక్టర్లు.. ఇక్కడ శిక్షణ ఇస్తారు. ఇక వొకేషనల్ కోర్సులకు కోసం ప్రత్యేకమైన విద్యార్హతలు ఏమీ అవసరం లేదు. కానీ ఇండస్ట్రియల్ కోర్సుల్లో శిక్షణ పొందాంటే మాత్రం .. పది లేదా ఐటీఐ, డిప్లమా, గ్రాడ్యుయేషన్ పూర్తి అయి ఉండాలి. పిల్లలు ఉన్న తల్లులు కూడా ఇక్కడ శిక్షణ పొందేలా ఏర్పాట్లు చేశారు.

నైపుణ్యాభివృద్ధి ద్వారా సమాజాభివృద్ధి సాధించాలన్న తమ అంకితభావానికి ఈ కేంద్రం ఓ గీటురాయి అవుతుందని డాక్టర్ విజయ్ కుమార్ దాట్ల ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ డాక్టర్ త్రిశన్య రాజు తెలిపారు. స్కిల్ డెవలప్మెంట్ ద్వారా సమాజ సాధికారత సాధించడం మార్పు వైపు ప్రయాణం అవుతుందని, ఇది కేవలం మిషన్ మాత్రమే కాదు అన్నారు. నిరుద్యోగ యువతలోని సామర్థ్యాన్ని.. బీఈ సిల్క్ సెంటర్ ద్వారా ..ఓ అవకాశంగా మార్చి, సమగ్ర అభివృద్ధి దిశగా, బంగారు భవిష్యత్తును అందించేలా మార్చనున్నట్లు చెప్పారు.ఖాళీగా ఉన్న జీహెచ్ఎంసీ మోడల్ మార్కెట్ బిల్డింగ్‌ను .. బీఈ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌గా దాట్ల ఫౌండేషన్ మార్చింది. వీటిల్లో క్లాస్ రూమ్‌లు, క్యాంటీన్, కౌన్సిలింగ్ రూమ్, ఫార్మా ట్రైనింగ్ ల్యాబ్‌లు, 16 నీట్ల కంప్యూటర్ ల్యాబ్‌ను ఏర్పాటు చేశారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి ఈ సెంటర్‌లో సుమారు 180 మంది అభ్యర్థులకు శిక్షణ ఇవ్వనున్నారు. ప్రతి ఏడాది దాదాపు 720 మంది వరకు ఇక్కడ శిక్షణ పొందే అవకాశం ఉన్నది.ప్రారంభోత్సవ కార్యక్రమంలో బీఈ డైరెక్టర్ ఇదిరా పీ రాజు, లైఫ్ సైన్సెస్ సెక్టార్ స్కిల్ డెవలప్మెంట్ కౌన్సిల్ సీఈవో గౌతమ్ భట్టాచార్య పాల్గొన్నారు.

కేంద్రం నిధులు సక్రమంగా వినియోగించాలి

-ప్రభుత్వ దవాఖానలు, పాఠశాలల్లో సౌకర్యాలు కల్పించాలి

-మేడ్చల్ జిల్లా అభివృద్ధి సమన్వయ,పర్యవేక్షణ దిశ కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్

హైదరాబాద్, జనవరి 9: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా చర్యలు తీసుకోవాలని, అభివృద్ధికి కేంద్రం అందిస్తున్న నిధులను సక్రమంగా వినియోగించి అభివృద్ధి పనులను పూర్తి చేయాలని మల్కాజిగిరి ఎంపీ, జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ దిశ కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్ అన్నారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్‌లో బుధవారం జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశ చైర్మన్ అధ్యక్షతన నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాల అమలుపై జిల్లాలోని అన్ని శాఖల ద్వారా పురోగతిని సమీక్షించారు.

ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు పౌష్టికాహారాన్ని అందించాలని, కల్తీ లేని పాలు, సరుకులు అందేలా చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ దవాఖానలు, పాఠశాలల్లో సమస్యలు పరిష్కరించి, సౌకర్యాలు కల్పించాలని సూచించారు. జవహర్‌నగర్ చెత్త డంపింగ్ చుట్టూ 20 కిలోమీటర్ల పరిధిలో భూగర్భ జలాలు కలుషితమయ్యాయని, అత్యవసర పనుల కోసం నిధులు కేటాయించాలని చెప్పారు. మన ఊరు-మన బడి కింద పాఠశాలలో పనులు నిలిచిపోయాని వాటితో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. నిలిచిపోయిన పనులను పూర్తి చేసి విద్యార్థుల ఇబ్బందులు పరిష్కరించాలని కోరారు.

పార్కులు ఇతర ప్రాంతాల్లో చెత్తను వేస్తున్నారని, స్వచ్ఛత, మరుగుదొడ్ల నిర్వహణ లేదని, కనీసం నీటి సరఫరా చేయడం లేదని సభ దృష్టికి తెచ్చారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో సమస్యలు తీవ్రంగా ఉన్నాయని, అంగన్‌వాడీలకు వేతనాలు అందడం లేదని అన్నారు. మేడ్చల్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గాల్లో ఉన్న డబుల్ బెడ్రూం ఇండ్ల వద్ద సౌకర్యాలు కల్పించాలని ఎమ్మెల్యేలు చామకూర మల్లారెడ్డి, వివేకానంద్ అన్నారు. డబుల్ బెడ్రూం ఇండ్ల వద్ద అంగన్‌వాడీ కేంద్రాలు, బస్తీ దవాఖానలు ఏర్పాటు చేయాలని కోరారు.

ప్రైవేట్ పాఠశాలల్లో పుస్తకాలు, దుస్తులు విక్రయిస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. విద్య, వైద్యం, తదితర సమస్యలపై ప్రతి మూడు నెలలకు సమావేశం నిర్వహించాలని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ అన్నారు. కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ ప్రజాప్రతినిధుల సలహాలు, సూచనలను పరిగణిస్తూ సమస్యలను పరిష్కరిస్తామని జిల్లాలను అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్తామని చెప్పారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రాధికా గుప్తా తదితరులు పాల్గొన్నారు.

నెల రోజుల పాటు బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడంపై నిషేధం : రాచకొండ సీపీ

హైదరాబాద్, జనవరి 9:రాచకొండ పోలీసు కమిషనరేట్ పరిధిలో మందు బాబులపై పోలీసులు ఆంక్షలు విధించారు. నెల రోజుల పాటు బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడంపై నిషేధం విధిస్తున్నట్లు సీపీ సుధీర్ బాబు ప్రకటించారు. ఈ నిషేధం జనవరి 11 నుంచి ఫిబ్రవరి 10వ తేదీ వరకు అమల్లో ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ ఆంక్షలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీపీ హెచ్చరించారు.

బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారితో మహిళలు, మరి ముఖ్యంగా పిల్లలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తమ దృష్టికి వచ్చిందని సీపీ సుధీర్ బాబు తెలిపారు. మహిళలతో అసభ్యంగా ప్రవర్తిస్తూ, వారిని మందుబాబులు మానసికంగా వేధిస్తున్నట్లు తమకు ఫిర్యాదులు అందాయన్నారు. మందుబాబుల చేష్టల వల్ల వాహనదారులు కూడా ఇబ్బందులు పడుతున్నట్లు తెలిసిందన్నారు. కొంతమంది వ్యక్తులు బహిరంగ ప్రదేశాల్లోనే మద్యం సేవించి, సైకోల్లా ప్రవర్తిస్తూ మహిళలు, పిల్లల్లో భయాందోళన కలిగిస్తున్నారని సీపీ పేర్కొన్నారు. ఈ క్రమంలో మహిళలు, పిల్లలకు భద్రత కల్పించాలనే ఉద్దేశంతోనే నెల రోజుల పాటు బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడంపై నిషేధం విధిస్తున్నట్లు సీపీ సుధీర్ బాబు తెలిపారు.

రూ.1,033 కోట్లతో శబరిమల అభివృద్ధి.. మాస్టర్ ప్లాన్‌కు కేరళ మంత్రివర్గం ఆమోదం

తిరువనంతపురం, జనవరి 9: కేరళలోని ప్రసిద్ధ శబరిమలను రూ.1,033.62 కోట్లతో అభివృద్ధి చేయనున్నారు. దీనికి సంబంధించిన మాస్టర్ ప్లాన్‌ను ఆ రాష్ట్ర మంత్రివర్గం ఆమోదించింది.సన్నిధానం, పంపా, ట్రక్ రూట్ వంటి కీలక ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి బ్లూప్రింట్ రూపొందించారు. మొత్తం రూ.778.17 కోట్ల వ్యయంతో సన్నిధానం ప్రాంతాన్ని మూడు దశల్లో అభివృద్ధి చేయనున్నారు. మొదటి దశ పనులకు రూ. 600.47 కోట్లు, 2028-2033 మధ్య చేపట్టనున్న రెండో దశ పనులకు రూ. 100.02 కోట్లు, 2034-39 మధ్య చేపట్టనున్న మూడో దశ పనులకు రూ.77.68 కోట్లు కేటాయించనున్నారు.

కాగా, అయ్యప్ప స్వామి సన్నిధానం ఆధ్యాత్మిక, సాంస్కృతిక ప్రాముఖ్యతకు భంగం కలుగకుండా లేఅవుట్ ప్లాన్ రూపొందించినట్లు కేరళ ప్రభుత్వం తెలిపింది. ఈ ప్రాంతాన్ని ఎనిమిది జోన్‌లుగా విభజించినట్లు పేర్కొంది. మకరవిళక్కు దృశ్యాలు కనిపించేలా, భక్తుల రద్దీని నియంత్రించేలా రెండు ఓపెన్ ప్లాజాలు నిర్మించనున్నట్లు వెల్లడించింది.

మరోవైపు అటవీ మార్గంలో ప్రయాణించే యాత్రికుల సురక్షితం, సౌకర్యం కోసం వాహన రూట్ లేఅవుట్ ప్లాన్‌ను రూపొందించారు. ఈ మార్గంలో పెల్టర్లు, విశ్రాంతి భవనాలు నిర్మిస్తారు. రోడ్డుకు రెండు వైపులా అత్యవసర వాహన లేన్, పర్యావరణ పునరుద్ధరణ కోసం బఫర్ జోన్‌లతో ప్రణాళికలు సిద్ధం చేశారు. రూ. 47.97 కోట్ల వ్యయంతో ట్రక్ రూట్ అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. తొలి దశ పనులకు రూ.32.88 కోట్లు, రెండో దశ పనులకు రూ.15.50 కోట్లు కేటాయించనున్నారు.కాగా, పంపా అభివృద్ధికి రూ.207.48 కోట్లు ఖర్చవుతుందని అంచనా వేశారు. మొదటి దశకు రూ. 184.75 కోట్లు, 2028-33 మధ్య రెండో దశ పనులకు రూ.22.73 కోట్లు కేటాయిస్తారు. శబరిమల మాస్టర్ ప్లాన్ ప్రకారం పంపా, ట్రక్ రూట్ అభివృద్ధికి కలిపి మొత్తం రూ. 255.45 కోట్లు ఖర్చవుతుందని అంచనా వేశారు.

జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ద్వారా వ్యవసాయ వ్యవసాయ అనుబంధ రుణాలకు పెద్దపీట వేయాలి.

- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు .

-కలెక్టర్ అధ్యక్షతన ఉమ్మడి మెదక్ జిల్లా కేంద్ర సహకార బ్యాంకు సాంకేతిక కమిటీ సమావేశం.

సంగారెడ్డి,జనవరి 08(నేటి నిజం ప్రతినిది)జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ద్వారా వ్యవసాయ వ్యవసాయ అనుబంధ రంగాల రైతులకు విరివిగా అందజేయాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఉమ్మడి మెదక్ జిల్లా కేంద్ర సహకార బ్యాంకు సాంకేతిక కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సమావేశంలో మాట్లాడారు. ది డిస్ట్రిక్ట్ కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ లిమిటెడ్. ఉమ్మడి మెదక్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో 2025-26 సంవత్సరానికి పంట రుణాల జారీకి వివిధ వ్యవసాయ ఉద్యాన పంటలకు వాస్తవిక స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ఫిక్స్ చేయడం , రికవరీ కి గడువు తేదీని ఖరారు చేయడం తదితరు అంశాలను సమావేశంలో చర్చించారు. 2025-26 సంవత్సరానికి డెయిరీ, షీప్ పోల్ట్రీ రుణాల జారీకి వివిధ డెయిరీ, గొర్రెలు , పౌల్ట్రీ యూనిట్‌లకు ఫైనాన్స్ రికవరీకి గడువు తేదీని సమావేశంలో నిర్ణయించారు. సహకార బ్యాంకులు నూతన రుణాలు అందజేయాలని కమర్షియల్ బ్యాంకులతో పోటీపడి రైతులకు సేవలు అందించాలని కలెక్టర్ ఈ సందర్భంగా బ్యాంకు అధికారులకు విజ్ఞప్తి చేశారు. రై

గణతంత్ర దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లు చేయాలి

– జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు.

సంగారెడ్డి ,జనవరి 09 (నేటి నిజం ప్రతినిది)జనవరి 26 గణతంత్ర

దినోత్సవం సందర్భంగా అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ క్రాంతి వల్లూరు అధ్యక్షతన జనవరి 26, గణతంత్ర దినోత్సవ కార్యక్రమాల ఏర్పాట్లపై ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ కాంప్లెక్స్ సమావేశ మందిరం లో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి ల తో కలిసి వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వగించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారుల నిర్దేశించి మాట్లాడారు . గణతంత్ర దినోత్సవ వేడుకలకు సంబంధించిన వేదికను తగిన శ్రద్ధతో ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గణతంత్ర దినోత్సవానికి అనువుగా జరిగే పరేడ్ ప్రదర్శనకు అన్ని శాఖల నుంచి సమన్వయం చేసుకొని వేడుకలలో ఇలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. జిల్లాలో సురక్షితమైన వాతావరణం లో గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించేందుకు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని పోలీసు శాఖకు సూచించారు. పోలీసు శాఖ, ఎన్‌సీసీ, స్కౌట్స్ అండ్ గైడ్స్,జాతీయ భావాలు, దేశభక్తి గేయలతో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకర్షణీయంగా ఉండేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆయా శాఖల అధికారులకు సూచించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఒక్కసారి వాడి పారేసే ప్లాస్టిక్ ను నిషేధించాలన్నారు. ఈ కార్యక్రమం జరిగే ప్రదేశాల్లో స్వచ్ఛభారత్ కార్యక్రమం కింద శుభ్రత పనులను పూర్తి చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ప్రత్యేకంగా వేదిక వద్దకు వచ్చే మార్గాలను పరిశుభ్రంగా ఉంచడం ,తాగునీటి సౌకర్యం కల్పించడం వంటి పనులపై దృష్టి పెట్టాలన్నారు. దేశభక్తి గేయలతోవిద్యార్థులు, యువతతో సాంస్కృతిక ప్రదర్శనల ఏర్పాట్లు చేయాలని విద్యాశాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వివిధ శాఖల ద్వారా జరుగుతున్న అభివృద్ధి పనులను తెలిపే శకటాల ప్రదర్శనలతో గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలన్నారు. వివిధ విద్యానంస్థల నుంచి మంచి ప్రదర్శనల్ని ఎంపిక చేయడం, అవార్డుల ద్వారా విద్యార్థులను ప్రోత్సహించడం పట్ల స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చారు. గణతంత్ర దినోత్సవానికి ముఖ్య అతిథిగా రాజకీయ ప్రముఖులు, పదవీ విరమణ పొందిన ఉద్యోగులు, సంఘ సేవకులను ఆహ్వానించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రతి శాఖ తన పనిని సమయానికి పూర్తి చేసి, నిర్దేశిత సమయానికి అన్ని ఏర్పాట్లను పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో డి ఆర్ ఓ పద్మజ రాణి , పోలీస్ శాఖ అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఖమ్మంనగర నాయిబ్రాహ్మణ సేవసంఘం అధ్యక్ష, కార్యదర్శులుగా ఏకగ్రీవ ఎన్నిక

ఖమ్మం, జనవరి 9 (నేటినిజం ప్రతినిధి) :ఖమ్మం నగర నాయిబ్రాహ్మణ సేవ సంఘం అధ్యక్ష, కార్యదర్శులుగా యలమందల జగదీష్,గుండ్లపల్లి శ్రీనివాసులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆ సంఘ కమిటీ సభ్యులు 12మంది తెలియజేశారు. గత పాలక కమిటీ గడువు ముగిసినందున సభ్యత్వం తర్వాత అధ్యక్ష కార్యదర్శుల కొరకు షెడ్యూల్ విడుదల చేయడమైనద ని, పోటీకి ఎవరూ రానందున ఇద్దరు వ్యక్తులు మాత్రమే అధ్యక్ష,కార్యదర్శి పదవులకు నామినేషన్ వేశారని నిర్ణీత సమయంలో ఎవరూ నామినేషన్ వేయనందున వచ్చిన ఇద్దరినీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. అధ్యక్షులుగా యలమందల జగదీష్, కార్యదర్శిగా గుళ్ళపల్లి శ్రీనివానరావు లను మూడు సంవత్సరాల పాటు అధ్యక్ష, కార్యదర్శులుగా కొనసాగించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షుడిగా ఎన్నికైన యలమందల జగదీష్ మాట్లాడుతూ...నేటి నుంచి సంఘ అభివృద్ధికి తోడ్పడుతూ సంఘంలో ఏ సభ్యుడికి ఆపద వచ్చినా అన్నివేళలా అందుబాటులో ఉండి సమస్యను పరిష్కరిస్తానని, త్వరలో సభ్యులందరికీ ఐడి కార్డులు అందజేస్తానని తెలియజేశారు. తనపై ఎంతో నమ్మకంతో బాధ్యతను అప్పగించిన సంఘ సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఆలేటి వెంకటప్పయ్య, దోమకొండ నాగేశ్వరరావు, సురభి సైదులు, రావులపాటి శ్రీనివాస్, గుండె మెడ గిరి ప్రసాద్, సూత్రపు శ్రీనివాస్, రాము, తుపాకుల కృష్ణయ్య, నాగవల్లి ప్రభాకర్, రాసామల్ల నరసింహారావు, గాధ శ్రీనివాసరావు, గజ్జల వెంకన్న, తదితరులున్నారు.

సంక్షేమం ఆగదు.. విపక్షాలకు డిప్యూటీ సీఎం భట్టి చురకలు

-33/11కేవి విద్యుత్ ఉప కేంద్రాలను ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి.మల్లు భట్టి విక్రమార్క

మహబూబ్‌నగర్,జనవరి 9: ప్రతిపక్ష పార్టీలు ఎన్ని కుట్రలు పన్నినా సంక్షేమ పథకాల అమలు మాత్రం ఆగదని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. వనపర్తి నియోజకవర్గంలో విద్యుత్ ఉప కేంద్రాల శంకుస్థాపన, ప్రారంభోత్సవానికి రేవల్లి మండలం తల్పునూర్ గ్రామానికి చేరుకున్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పుష్పగుచ్ఛం అందజేసి శాలువా కప్పి స్వాగతం పలికారు.

అనంతరం పోలీసులచే గౌరవ వందనం స్వీకరించారు.

అలాగే గోపాల్ పేట మండలం ఏదుట్ల గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన 33/11కేవి విద్యుత్ ఉప కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీల న్నింటినీ అమలుచేసి తీరుతామన్నారు. రైతుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్ద పీట వేసిందని అన్నారు. రాష్ట్ర ప్రభు త్వానికి ఆర్థిక ఇబ్బందులున్నా పాత పథకాలకు కోత విధించడం లేదన్నారు .రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులను జమ చేస్తామని, ఎన్నికల్లో హామీ ఇచ్చిన గ్యారంటీలను ప్రజా ప్రభుత్వం అమలు చేయదంటూ ప్రతి పక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నా యని, వాటిని ఎవరూ నమ్మవద్దన్నారు. ప్రభుత్వ పథకాలను కార్యకర్తలు క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లాలి అని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఉప ముఖ్యమంత్రి వెంట నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు డాక్టర్ మల్లు రవి, రాష్ట్ర ప్రణాళిక ఉపాధ్యక్షులు డాక్టర్ చిన్నారెడ్డి, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డిలున్నారు.

చౌటుప్పల్‌లో ట్రిపుల్ ఆర్ నిర్వాసితుల ఆందోళన

చౌటుప్పల్, జనవరి 9 : రీజినల్ రింగ్ రోడ్డులో భూములు కోల్పోతున్న నిర్వాసితులు ఆందోళనకు దిగారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ ఆర్డీవో కార్యాలయం ఎదుట గురువారం చౌటుప్పల్, వలిగొండ మండల్లాలోని వివిధ గ్రామాల రైతులు అధిక సంఖ్యలో తరలివచ్చి ధర్నా చేశారు. ఈ ఆందోళనను అడ్డుకునేందుకు పోలీసులు పెద్దఎత్తున మోహరించారు. అయినా రైతులు లెక్క చేయకుండా ధర్నాకు దిగారు. అనంతరం 65వ జాతీయ రహదారిపైన రాస్తారోకో కూడా చేశారు.

వారిని పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా 'మా భూములు మాకే కావాలి..కన్న తల్లి ముద్దురా ట్రిపుల్ ఆర్ వద్దురా.. ప్రాణం పోయినా సరే భూములు ఇవ్వం' అంటూ రైతులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ తమ భూములను వదులుకునే ప్రసక్తే లేదని తెలిపారు. ఎన్నో రోజులుగా తాము నిరసన వ్యక్తం చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అలైన్‌మెంట్ మార్చే వరకు పోరాటం కొనసాగుతుందన్నారు. ప్రభుత్వం పోలీస్ యంత్రాంగం ద్వారా తమ నిరసన అణచివేయడం సరైందికాదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

మెడికల్ మాఫియాను అరికట్టాలి

ఖమ్మం, జనవరి 9 (నేటినిజం ప్రతినిధి) : జిల్లాలో మెడికల్ మాఫియాను అరికట్టాలని, నిబంధనలు పాటించని మెడికల్ షాపులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ డ్రగ్ అధికారికి ప్రగతిశీల యువజన సంఘం, ప్రగతిశీల మహిళా సంఘాల ఆధ్వర్యంలో గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పిఓడబ్ల్యు రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ శిరోమణి, పివైఎల్ జిల్లా కార్యదర్శి ఎన్వి రాకేష్ లు మాట్లాడుతూ...ప్రభుత్వ హాస్పిటల్లో మెరుగైన వైద్యం అందకపోవడంతో తప్పని పరిస్థితులలో పేద మధ్యతరగతి ప్రజలు ప్రైవేటు కార్పొరేట్ ఆసుపత్రిలోనూ ఆశ్రయిస్తున్నారు, దీన్ని ఆసరా చేసుకుని ప్రైవేట్ కార్పొరేట్ ఆసుపత్రులు అధిక ఫీజులను వసూలు చేసి పేదలను దోసుకుంటున్నారు. ప్రైవేట్ హాస్పిటల్స్ తో సంబంధం పెట్టుకున్న మెడికల్ షాపులలో అధికంగా వసూల్ చేసి బిల్లును కూడా ఇవ్వకుండా దోసుకుంటున్న ఫలితంగా పేద, మధ్యతరగతి కుటుంబాలు మరింత పేదలుగా మారుతున్నారు, పేదల ఆదాయంలో ఎక్కువ మొత్తం వైద్యానికే చెల్లిస్తూ నష్టపోతున్నారు. కావున ప్రభుత్వ హాస్పిటల్స్ లో సమస్యలను పరిష్కరించి హాస్పిటల్స్ బలోపేతం చేయాలి ప్రైవేట్ కార్పొరేట్ హాస్పిటల్స్ దోపిడిని అరికట్టాలని. ప్రైవేట్ మెడికల్ షాప్ లపై అధికారుల పర్యవేక్షణ లోపం వల్ల జోరుగా డ్రగ్స్ దందా కొనసాగుతోందన్నారు. కొన్ని మెడికల్ షాపులలో ఫార్మాసిస్ట్ ఉండడం లేదని, అనుభవం లేని టెన్త్ ఇంటర్మీడియట్ చదివేనా వారితో మందులను విక్రయిస్తున్నారని ఆరోపించారు. డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండానే మందులను విక్రయిస్తున్నారన్నారు. నిబంధనలు పాటించకుండా, ఎక్కువ ధరకు మందులను విక్రయిస్తున్న షాపులపై చర్యలు తీసు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యు జిల్లా కార్యదర్శి ఆవుల మంగతాయి, జిల్లా ఉపాధ్యక్షురాలు టీ.ఝాన్సీ, పివైఎల్ నగర కార్యదర్శి రవీందర్ పాల్గొన్నారు.

ఉద్యోగంతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ చాటాలి

–రాచకొండ సీపీ సుధీర్‌బాబు

హైదరాబాద్, జనవరి 9: ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూ, క్రీడల్లో ప్రావీణ్యం ఉన్న వాళ్లు తమ

ప్రత్యేక ప్రతిభను ప్రదర్శిస్తూ పతకాలు సాధించి రాచకొండ కమిషనరేట్‌కు మంచిపేరు తీసుకురావాలని పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు ఆకాంక్షించారు. వియత్నంలో గత ఏడాది డిసెంబర్ 6 నుంచి 9వ తేదీ వరకు జరిగిన 2024 ఆసియా ఓపెన్ పోలీస్ తైక్వాండో ఛాంపియన్‌షిప్ పోటీల్లో రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పని చేస్తున్న ఏఆర్ కానిస్టేబుల్ సంజీవ్‌కుమార్ అండర్-34 కేటగిరిలో తృతీయ స్థానంలో నిలిచి కాంస్య పతకాన్ని సాధించాడు.

ఈ పోటీల్లో సుమారు 30 దేశాల నుంచి 2500 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. కాంస్య పతకం పొందిన సంజీవ్‌కుమార్ బుధవారం నేరేడ్‌మెట్‌లోని రాచకొండ కమిషనర్ కార్యాలయంలో సీపీ సుధీర్‌బాబును కలిశాడు. ఈ సందర్భంగా సీపీ సంజీవ్ కుమార్‌ను అభినందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో రిజర్వు ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

కేటీఆర్‌ను అరెస్ట్ చేస్తే.. రాష్ట్రం అగ్ని గుండమే : సుంకె రవిశంకర్

హైదరాబాద్, జనవరి 9:బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పైతప్పుడు కేసులు పెట్టి.. అక్రమంగా అరెస్ట్ చేయాలని చూస్తే రాష్ట్రం అగ్ని గుండంగా మారుతుందని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ హెచ్చరించారు.

గురువారం ఆయన కరీంనగర్ జిల్లా గంగాధర మండలం కురిక్యాలలోని శుభమస్తు ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఫార్ములా-ఈ రేసులో ఎలాంటి అవినీతికి తావులేకున్నా ప్రభుత్వం అక్రమ కేసులతో వేధింపులకు గురి చేస్తోందని విమర్శించారు.

కేవలం ప్రభుత్వ వైఫల్యాలు, ఎన్నికల హామీలపై మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు ప్రశ్నిస్తున్నందున వారిపై అక్రమంగా కేసులు పెడుతోందని మండిపడ్డారు. కేసీఆర్ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించి దేశానికే రోల్‌మోడల్‌గా నిలువగా, రేవంత్‌రెడ్డి పాలనలో అధోగతి పాలవుతోందన్నారు. చొప్పదండి నియోజకవర్గానికి వరప్రదాయినిగా ఉన్న నారాయణపూర్ రిజర్వాయర్‌ను ఎల్లంపల్లి జలాలతో నింపి పంటలకు సాగు నీరు అందించాలని డిమాండ్ చేశారు.

నారాయణపూర్ రిజర్వాయర్ కింద నియోజకవర్గంలో దాదాపు 70ఎకరాలకు సాగునీరు అందుతుందని పేర్కొన్నారు. నాలుగు రోజుల్లో రిజర్వాయర్‌కు నీటిని విడుదల చేకుంటే రైతులతో కలిసి ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో గంగాధర సింగిల్‌విండో చైర్మన్ దూలం బాలగౌడ్, ఏఎంసీ మాజీ చైర్మన్ సాగి మహిపాల్‌రావు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మేచినేని నవీన్‌రావు, మాజీ సర్పంచులు కంకణాల విజేందర్‌రెడ్డి, ఎండీ నజీర్, వేముల దామోదర్, ముక్కెర మల్లేశం, జోగు లక్ష్మీరాజం, రామిడి సురేందర్, వడ్లూరి ఆదిమల్లు, పొట్టల కనకయ్య, నాయకులు పాల్గొన్నారు.

ఓయూ పరిధిలో డిగ్రీ కోర్సుల పరీక్షల ఫలితాల విడుదల

హైదరాబాద్, జనవరి 9:ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ డిగ్రీ కోర్సుల పరీక్షా ఫలితాలను విడుదల చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. బీఏ, బీబీఏ, బీకామ్, బీఎస్సీ తదితర కోర్సుల మూడు, అయిదో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షల ఫలితాలను విడుదల చేసినట్లు చెప్పారు. ఈ ఫలితాలను ఓయూ వెబ్‌సైట్ లిలిలి.నీబఎజీనితిజీ.జీఞ.తినిలో అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు.

విద్యుత్ షాక్‌తో పంట చేనులోనే రైతు మృతి

హైదరాబాద్, జనవరి 9: నిర్మల్‌జిల్లా దిలావర్‌పూర్ మండలంలోని సాంగ్వీ గ్రామానికి చెందిన రైతు పంతులు భూమన్న(69) విద్యుత్ షాక్‌తో చేనులోనే మృత్యువాత పడ్డాడు. పోలీసుల కథనం ప్రకారం.. మాయాపూర్ గ్రామ శివారులో బుధవారం రాత్రి తనకున్న చేనుకు నీరు పెట్టడానికి వెళ్లాడు. బోరు మోటారు స్విచ్ ఆన్ చేస్తుండగా షాక్ తగిలి మృత్యువాత పడ్డాడు.

భూమన్న ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు చేను వద్దకు వెళ్లారు.

చేనులోనే నిర్జీవంగా పడి ఉండడాన్ని గమనించారు. భూమన్న భార్య ఆడేల్లు ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సందీప్ తెలిపాడు. కాగా.. భూమన్న కుమారుడు మూడేండ్ల క్రితం మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు.

త్వరలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ల ప్రారంభానికి కృషి.. ఎమ్మెల్యే ధన్ పాల్

నిజామాబాద్, జనవరి 9:ప్రజా ఆరోగ్యం, అవసరాలకు అనుగుణంగా నిర్మించిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్లను త్వరలో ప్రారంభించేలా కృషి చేస్తామని అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ అన్నారు. బుధవారం నగరంలోని అహ్మది బజార్, ఖలీల్ వాడిలోని ఇంటిగ్రేటెడ్ మార్కె ట్లను అర్బన్ శాసనసభ్యు లు ధన్ పాల్ సూర్య నారాయణ మున్సిపల్ కమిషనర్ దిలీప్ కుమార్ తో కలిసి సందర్శించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ?. అహ్మది బజార్ లో రూ.9 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణం పనులు పూర్తయి దాదాపు రెండు సంవత్సరాలు అవుతున్నా ప్రారంభం కాకపోవడంతో అసాంఘీక కార్యకలాపాలకు అడ్డాగా మారిందన్నారు.

97 షటర్స్ తో నిర్మాణమైన మార్కెట్ నాన్ వెజ్ కు 38, జనరల్ కు 59 చొప్పున విధివిధానాలకు లోబడి కేటాయింపులు జరుగుతాయని, ప్రజలకు త్వరలో అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు.

ఖలీల్ వాడిలోని మల్టీపుల్ ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పనులు రూ 4.50 కోట్ల వ్యయంతో దాదాపు పూర్తి కావడం జరిగిందన్నారు. మిగిలిన పనులకు రూ.1.50 కోట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు.

త్వరలో పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకొని ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు.

మల్టీపుల్ ఇంటిగ్రేటెడ్ మార్కెట్ లో నాన్ వెజ్ 32, ఫ్లవర్ అండ్ ఫ్రూట్స్ 16,వెజ్ 64 స్టాల్స్ ను మున్సిపల్ విధివిధానాలకు లోబడి కేటాయింపులు జరుగుతాయన్నారు. మార్కెట్ల ప్రారంభం ఆలస్యానికి గల కారణాలు నగర పాలక సంస్థ కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. చట్టపరమైన విధివి ధానాలు పూర్తి చేసి అతి త్వరలో మార్కెట్ ప్రారంభానికి కృషి చేయాలని సూచించారు.

నిజామాబాద్ కార్పొ రేషన్ ను తెలంగాణలో ఆదర్శవంతంగా మొదటి స్థానంలో నిలబడేలా కృషి చేయాలన్నారు. ఇందుకు నగర ప్రజలందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఈఈ మురళి, ఆర్ అండ్ బీ డిపార్ట్ మెంట్ ఏఈ సాయికుమార్, మున్సిపల్ సిబ్బంది, బీజేపీ కార్పొరేటర్లు నాయకులు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర భాషా మరియు సాంస్కృతిక శాఖ
యం.వి.ఆర్.ఫౌండేషన్
సంయుక్త ఆధ్వర్యంలో
ఆహ్వానం
గ్రంథావిష్కరణ సభ
సప్తశతి
(వివిధకవుల సప్తపదుల కవితాసంకలనం)
సృజనకర్త :సుధామ
వైజయంతి
(విహారి - 'జగన్నాథ పండితరాయలు' నవలా సమాలోకనం)
2025 జనవరి '11 శనివారం ఉదయం 10 గంటలకు
ముఖ్యఅతిథి,ఆవిష్కర్త : డా.కె.వి.రమణాచారి గారు (విశ్రాంత ఐ.ఏ.ఎస్.అధికారి) (పూర్వ సలహాదారు,తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం)
అధ్యక్షులు: డా.పై. రామకృష్ణారావు (ప్రముఖ కవి,సాహితీ వేత్త)
విశిష్ట అతిథి: శ్రీ జి. వల్లీశ్వర్ (పూర్వ సంపాదకులు,ఆంధ్రప్రదేశ్ మాసపత్రిక)
ఆత్మీయ అతిథులు : శ్రీ సింహప్రసాద్ (సుప్రసిద్ధ కథా,నవలా,నాటక రచయిత)
శ్రీ సి.ఎస్.రాంబాబు (సాహితీవేత్త ,ఆకాశవాణి పూర్వ సహాయ సంచాలకులు)
సమావేశ మందిరం (మొదటి అంతస్తు) రవీంద్ర భారతి హైదరాబాదు
నిర్వహణ
మట్టిగుంట వెంకటరమణ యం.వి.ఆర్.ఫౌండేషన్,హైదరాబాదు

కేటీఆర్ గారూ.. సత్యం మీ వైపే ఉంది : ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

హైదరాబాద్, జనవరి 9:కేటీఆర్ గారూ.. ఏసీబీ కేసులో చింతించాల్సిన పని లేదు.. సత్యం మీ వైపే ఉందని బీఆర్ఎస్ సీనియర్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. తెలంగాణ మొబిలిటీ వ్యాలీ కోసం మీరు విత్తనం నాటారు. ఇది మిలియన్ల డాలర్ల పెట్టుబడిని తీసుకువచ్చేది, తెలంగాణ యువతకు వేల ఉద్యోగాలను సృష్టించేది అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తెలిపారు.

ప్రతీకారంతో మత్తులో ఉన్న రేవంత్ రెడ్డి, అజ్ఞానంతో తెలంగాణ రాబరీ వ్యాలీ కోసం విత్తనాలు నాటడానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నాడు. తెలంగాణను పట్టపగలే అతని కుటుంబం, అనుచరులు దోచుకోవచ్చు. సత్యానికి, అబద్ధానికి మధ్య జరుగుతున్న యుద్ధం ఇది. విషానికి, విజన్‌కు మధ్య జరిగే పోరాటం ఇది. చరిత్ర ఎల్లప్పుడూ నిజం వైపే ఉంటుందని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ స్పష్టం చేశారు.

ప్రభుత్వ విద్యా సంస్థల్లో కార్పొరేట్ శిక్షణ

-ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

-కెజిబివిలలో ఐఐటి,జేఈఈ,నీట్ ఆన్లైన్ ఎడ్యుకేషన్ ప్రారంభం

రాజన్న సిరిసిల్ల, జనవరి 9:(నేటినిజం ప్రతినిధి): కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు(కెజిబివి) లలో ఐఐటి, జేఈఈ,నీట్ ఆన్లైన్ ఎడ్యుకేషన్ ను రాజన్న సిరిసిల్ల జిల్లాలోని రుద్రంగి కెజిబివిలో విద్యార్థినులకు ఐఐటి,జేఈఈ,నీట్ ఆన్లైన్ ఎడ్యుకేషన్ ను ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా కలిసి గురువారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోనే ప్రప్రథమంగా జిల్లాలోని కెజిబివిలలో ఐఐటి, జేఈఈ, నీట్ ఆన్లైన్ ఎడ్యుకేషన్ ప్రారభించడం జరుగుతుందని అన్నారు. విద్యార్థులు అన్ని పరీక్షలలో రాణించేలా తర్ఫీదు చేయడం జరిగిందని పేర్కొన్నారు.

ప్రభుత్వ కళాశాలను తనిఖీ చేసిన ఇంటర్ బోర్డు పర్యవేక్షణ అధికారి

రాజన్న సిరిసిల్ల, జనవరి 9:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను గురువారం తెలంగాణ ఇంటర్ బోర్డ్ పర్యవేక్షణ అధికారి కే వసుంధర దేవి సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థిని, విద్యార్థుల తో సమావేశాన్ని నిర్వహించి, విద్యార్థులు ఎలాంటి చెడు వ్యసనాలు, సోషల్ మీడియ కి బానిస కాకుండా ప్రతిరోజు ప్రణాళికబద్ధంగా చదువుకొని రాబోయే పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి, కళాశాలకి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. అనంతరం అధ్యాపకులతో సమావేశాన్ని నిర్వహించి, విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచుతూ రాబోయే పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించడానికి కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ కళాశాలలో అడ్మిషన్ల సంఖ్యను పెంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంటర్ విద్యాధికారి వై శ్రీనివాస్, కళాశాల ప్రిన్సిపల్ సిహెచ్ శరత్ కుమార్, అధ్యాపకులు ఆర్ శేఖర్, వి జయ భారత రెడ్డి, ఇ మహేందర్, ఎస్ దేవయ్య, యు రవీందర్, ఎన్ గోపి, ఎస్ సంతోష్, వి అంజయ్య, ఎం మహేందర్ రెడ్డి, జి అశోక్, ఎం శ్రీనివాస రావు, లత, మంగమ్మ, అరుణ, స్వప్న, జ్యోతి, దీపిక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

ఐరన్ ఫ్యాక్టరీలో ఘోర ప్రమాదం.. నలుగురు దుర్మరణం

న్యూఢిల్లీ, జనవరి 9:ఇనుము తయారీ కంపెనీలో ఘోర ప్రమాదం జరిగింది. ముడి సరుకు నిలువ ఉంచేందుకు ఏర్పాటు చేసిన భారీ సైలో స్ట్రక్చర్ కుప్పకూలింది. ప్రమాదంలో నలుగురు కూలీలు దుర్మరణం పాలయ్యారు. తీవ్రంగా గాయపడిన మరో కూలీని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం ముంగేలి జిల్లా లోని సర్గావ్ పట్టణంలో గురువారం మధ్యాహ్నం ఈ ఘటన చోటుచేసుకుంది.

సైలో స్ట్రక్చర్ ఒక్కసారిగా కుప్పకూలడంతో అక్కడే పనిచేస్తున్న పలువురు కూలీలు దాని కింద చిక్కుకున్నారు. కంపెనీ యాజమాన్యం పోలీసులకు సమాచారం ఇచ్చింది. సమాచారం అందుకున్న రెస్క్యూ టీమ్స్ హుటాహుటిన ఘటనా ప్రాంతానికి చేరుకున్నాయి. ఒక క్షతగాత్రుడిని రక్షించి చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించాయి. ఆ తర్వాత మరో నాలుగు మృతదేహాలను వెలికితీశాయి.కాగా సైలో స్ట్రక్చర్ కింద చిక్కుకున్న మిగతా వారిని రక్షించేందుకు సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

తప్పు జరిగింది.. క్షమించండి : డిప్యూటీ సీఎం పవన్

-టీటీడీ పాలక మండలి బాధ్యత వహించాలి

-మృతుల కుటుంబాలకు క్షమాపణలు చెప్పాలి

-పోలీసుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోంది

తిరుపతి, జనవరి 9:తిరుపతి తొక్కిసలాట ఘటనపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పందించారు. తిరుపతి స్విమ్స్, రుయా ఆస్పత్రికి వెళ్లి క్షతగాత్రులను పరామర్శించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని వైద్యులను ఆదేశించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తిరుపతి తొక్కిసలాట ఘటనపై కీలక వ్యాఖ్యలు చేశారు.

తిరుపతిలో పొరపాటు జరిగిందని.. బాధ్యత తీసుకుంటున్నామని డిప్యూటీ సీఎం పవన్ అన్నారు. దీనికి చేతులు జోడించి క్షమాపణలు కోరుతున్నా అని పవన్ అన్నారు.

ఈ ఘటనకు టీటీడీ ఈవో శ్యామలరావు, అదనపు ఈవో వెంకయ్య చౌదరి బాధ్యత వహించాలన్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని తగిన ఏర్పాట్లు చేయాల్సిన బాధ్యత ఈఓ, అడిషనల్ ఈఓ, చైర్మన్‌లపై ఉంది. మృతుల కుటుంబాల వద్దకు వెళ్లి వారిని పరామర్శించి, ధైర్యం చెప్పే బాధ్యత టీటీడీ పాలక మండలి తీసుకోవాలి అని అన్నారు.టికెట్ కౌంటర్ల వద్ద క్యూ లైన్లో ఉన్న భక్తులను, రద్దీని నియంత్రించడంలో పోలీసులు విఫలమయ్యారని పోలీసుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోందని అన్నారు. ఘటనపై పూర్తి స్తాయి విచారణ జరగాలి అని పేర్కొన్నారు.

డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇప్పిస్తానంటూ భారీ మోసం

హైదరాబాద్, జనవరి 9: డబుల్ బెడ్ రూమ్ ఇండు ఇప్పిస్తానంటూ మాయమాటలు చెప్పి ఓ దుండగుడు పేదల నుంచి భారీగా డబ్బులు వసూలు చేసి ముఖం చాటేశాడు. వివరాల్లోకి వెళ్తే..గచ్చిబౌలి టీఎన్జీవోస్ కాలనీకి చెందిన నాగరాజు అనే వ్యక్తి శేరిలింగంపల్లి ఎమ్మార్వో ఆఫీస్‌లో పని చేస్తున్నానని, డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇప్పిస్తానని 22 మంది వద్ద డబ్బులు వసూలు చేశాడు. ఒక్కొక్కరి దగ్గర నుంచి రూ.50 వేలు చొప్పున వసూలు చేశాడు.

దాదాపు రూ.10 నుంచి 15 లక్షల రూపాయల వసూళ్లు చేసినట్లు సమాచారం. అయితే బాధితులు పలుమార్లు నాగరాజుకు ఫోన్ చేయగా ఆఫీసులో ఉన్నాను.. కలెక్టరేట్‌లో ఉన్నాను అంటూ బకాయిస్తూ తప్పించుకుంటూ తిరుగుతున్నాడు. వెూసపోయామని గుర్తించిన బాధితులు గచ్చిబౌలి పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే ఫిర్యాదు చేసినా పోలీసులు పట్టించుకోవడం లేదని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

శని, ఆదివారాల్లో నీటి సరఫరాకు అంతరాయం..

హైదరాబాద్, జనవరి 9:జలమండలి పరిధిలోని హిమాయత్ సాగర్ రిజర్వాయర్ ఫోర్ బే, మిరాలం ఫిల్టర్ బెడ్స్ సెట్టింగ్ ట్యాంకులు, ఇన్‌లెట్ చానళ్లను శుభ్రం చేయనున్న నేపథ్యంలో పలు ప్రాంతాల్లో తాగునీటి సరఫరాలో అంతరాయం కలగనున్నది. ఈ నెల 11 (శనివారం)న ఉదయం ఆరు గంటల నుంచి మరుసటి రోజు ఆదివారం ఉదయం ఆరు గంటల వరకు ఈ క్లీనింగ్ పనులు నిర్వహించనున్నారు.

24 గంటల పాటు పలు ప్రాంతాల్లో తాగునీటి సరఫరాలో పూర్తిగా, మరికొన్ని ప్రాంతాల్లో పాక్షికంగా అంతరాయం ఏర్పడనుందని అధికారులు పేర్కొన్నారు. హసన్‌నగర్, కిషన్‌బాగ్, దూద్‌బౌలి, మిస్రిగంజ్, పత్తర్ గట్టి, దారుల్ షిఫా, మొఘల్‌పురా, జహనుమా, చందులాల్ బరాదరి, ఫలక్‌నుమా, జంగంమెట్ సరఫరాలో అంతరాయం ఉంటుందని, ఈ ప్రాంతాల వినియోగదారులు నీటిని పొదుపుగా వాడుకోవాలని అధికారులు కోరారు.

రూ. 500 ఇస్తేనే.. ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలన

-అధికారుల తీరుపై బస్తీవాసుల ఆందోళన

హైదరాబాద్, జనవరి 9:రూ. 500 ఇస్తేనే ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులు పరిశీలిస్తున్నారంటూ.. బస్తీవాసులు ఆందోళనకు దిగారు. ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలన పారదర్శకంగా జరగడం లేదని, అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయడంలో అధికారులు అవకతవకలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ మేరకు పెద్ద ఎత్తున రోడ్లపైకి వచ్చి ఆందోళన చేశారు. ప్రజాపాలనలో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు అధికారులు అల్లాపూర్ డివిజన్ పరిధిలోని న్యూ అల్లాపూర్‌లో ఇంటింటికీ వెళ్లి దరఖాస్తులను పరిశీలించారు.

ఈ క్రమంలో దరఖాస్తుల పరిశీలన పారదర్శకంగా జరగడం లేదని, అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయడంలో అధికారులు అవకతవకలు చేస్తున్నారని బస్తీవాసులు ఆరోపిస్తూ?పెద్దఎత్తున రోడ్ల పైకి ఆందోళన చేశారు. రూ. 500 ఇచ్చిన వారి దరఖాస్తునే పరిశీలిస్తున్నారని, పైసలు ఇవ్వని వారికి సాకులు చెప్పి.. తరువాత వచ్చి పరిశీలిస్తామని అధికారులు చెబుతున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ క్రమంలో న్యూఅల్లాపూర్‌లో పర్యటించిన కార్పొరేటర్ సబీహాబేగంను కలిసిన బస్తీవాసులు.. తమ గోడు వెల్లబోసుకున్నారు.

ఎలాగైనా న్యాయం చేయాలని మొరపెట్టుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సబీహాబేగం మాట్లాడుతూ..ఇందిరమ్మ ఇండ్ల సర్వేను అధికారులు పారదర్శకంగా నిర్వహించి అర్హులైన పేదలకే ఇండ్లు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇండ్ల కేటాయింపులో అధికారులు పారదర్శకంగా వ్యవహరించాలని, పార్టీలకు అతీతంగా ఇండ్లు లేని నిరుపేదలకే ఇండ్లు దక్కేలా చూడాలన్నారు. లబ్ధిదారుల ఎంపికలో జరుగుతున్న అవకతవకలపై ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు దృష్టికి తీసుకెళ్లి ..అర్హులైన వారికే ఇందిరమ్మ ఇండ్లు కేటాయించేలా చర్యలు తీసుకుంటానని ప్రజలకు హామీ ఇచ్చినట్లు కార్పొరేటర్ తెలిపారు. కార్యక్రమంలో బస్తీవాసులు నజీర్, శివరాజ్, మల్లికార్జున్, జాఫర్, బషీర్, అఫ్రాఫ్ పాల్గొన్నారు.

కేసు లేదు పీసు లేదు. ఇది ఒక లొట్టపీసు కేసు మాత్రమే. కేటీఆర్ సెటైర్లు..!

హైదరాబాద్, జనవరి 9:కనపుపు సింహాసనంపై శునకాన్ని కూర్చుండబెట్టినా దాని బుద్ధి మారందంటూ సీఎం రేవంత్‌ను ఉద్దేశించి బీఆర్ఎస్ అధినేత కేటీఆర్ సెటైర్లు వేశారు. తెలంగాణ భవన్‌లో ఆయన బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ' కేసు లేదు పీసు లేదు. ఇది ఒక లొట్టపీసు కేసు మాత్రమే. ఇందులో ఇంకా ఏం లేదు. ఈడికేలి పైసా పోయింది.. అక్కడ పైస ఉన్నది. అవినీతి ఎక్కడ జరిగిందని అడిగితే నీళ్లు నములుతున్నరు. అందుకే నేను రేవంత్‌రెడ్డిని అడుగుతున్న. నీకు పైశాచిక ఆనందం ఉంది. నేను జైలుకు వెళ్లినకాబట్టి అందరినీ జైలుకు పంపాలనే నీకు ఆనందం. నేను విదేశాలు తిరిగి పెట్టుబడులు తెచ్చినకాబట్టి నాకు విదేశాల స్థాయిలో రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందాలని నాకుంది. నీకు, మాకు తేడా అదే'నన్నారు.

నిన్ను ఎవరూ ముఖ్యమంత్రి కింద చూస్తలేరు..

'ప్రపంచపటంలో హైదరాబాద్, తెలంగాణను పెట్టాలని మా నాయకుడు కేసీఆర్, మా కమిట్‌మెంట్. మేం నీలాగా రూ.50లక్షలతో దొరికిన దొంగలం కాదు. నీలా లుచ్చా పనులు చేసినోళ్లం కాదు. నీకు భయపడేవారు బీఆర్ఎస్ పార్టీలో, తెలంగాణలో ఎవరూ లేరు. ఇది నేను చెప్పడం కాదు.. మీరంతా చూస్తున్నరు. రాష్ట్రంలో ఎవరూ రేవంత్‌రెడ్డిని ముఖ్యమంత్రి కింద చూస్తలేదు. ఎవరైనా ఏమన్నా అంటే కేసులు పెట్టి లోపటేస్తరు. ఆయనెవరో పేరు మరిచిపోయారని నేను అనను. ఎందుకంటే నిన్ను ఎవరూ గుర్తుపడుతలేరు. సంవత్సరం అయినా కూడా నిన్ను ఎవరూ దేకపోతే నేనేం చేయాలి? అందుకే పెద్దలు ఎప్పుడో చెప్పారు. కనపు సింహాసనమున శునకమును కూర్చుండబెడితే.. దానికి ఆ బుద్ధి రాదు. అందుకే భయపడేది లేదు. బాధపడేది లేదు. ఎన్నిసార్లు పిలిచినా విచారణకు వెళ్తా'నన్నారు.

ఇది లొట్టపీస్ కేసే..

'మీరంతా (బీఆర్ఎస్ శ్రేణులు) తదేక దీక్షతోని మన నాయకుడు కేసీఆర్ చెప్పినట్లుగా ఉద్యమంలో ఎంత కమిట్‌మెంట్‌తో పని చేసినమో.. అదే కమిట్‌మెంట్‌తో ముందుకు వెళ్దాం. వాళ్లు ఎన్ని ప్రశ్నలు వేసినా.. ఎన్ని సవాళ్లు విసిరినా.. ఎన్ని ఇబ్బందులు పెట్టినా.. కొత్త కొత్త కేసులు పెట్టినా భయపడేది లేదు. తలవంచేది లేదు. నిజాయితీకి ధైర్యం ఎక్కువ. ఎవరు ఏమనుకున్నా సరే.. ఇది లొట్టపీసు కేసే. ఆయన లొట్టపీసు ముఖ్యమంత్రే. బరాబర్ కొట్లాడుదాం.. గట్టిగా ముందుకు వెళ్దాం. నేతి బీరకాయలో ఎంత నెయ్యి ఉంటదో.. మైసూర్ బోండాలో ఎంత మైసూర్ ఉంటదో.. ఈ కేసులో ఉంది. కేసు లేదు తొక్క లేదు' అన్నారు.

రేవంత్‌రెడ్డి ప్రశ్నలు పంపిస్తడేమో..

ఈ సందర్భంగా ఏసీబీ అధికారులు విచారణకు పిలిచారా? అని పలువురు ప్రశ్నించగా.. వాళ్ల వద్ద అడిగేందుకు ప్రశ్నలు లేవని.. రేవంత్‌రెడ్డి మళ్లీ పంపిస్తే పిలిస్తారు కావొచ్చు అని కేటీఆర్ పేర్కొన్నారు. 'ఇందులో ఏం ఉందని అడుగుతున్నరని తాను ఏసీబీ అధికారులను అడిగానన్నారు.

జైల్ అందులో నుంచి ఇండ్లకు.. ఇండ్ల నుంచి అండ్లకు వెళ్లింది నీకు తీలుసా.. అని అడుగుతున్నారని, ఒక మంత్రిగా తెలంగాణ బాగును కోరే వ్యక్తిగా.. నేను నిబ్బతతో మా హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను పెంచేందుకు ఈ-రేస్ ఇక్కడ ఉండాలని నిర్ణయం తీసుకున్నానని చెప్పానన్నారు.

ఒక పైసా అవినీతి, చిన్న తప్పుకానీ చేయలేదని.. చేసినట్లు మీ కేసులో మీరే రుజువు చేయలేకపోతున్నారని అన్నట్లు తెలిపారు. అక్రమ కేసు బనాయించి నాలుగు రోజులు జైలులో పెట్టాలనే పైశాచిక, శునకానందం నీకు (సీఎం) ఉంటే.. ఉండొచ్చు.

కానీ, భయపడేది ఎవరూ లేరని, తమకు న్యాయస్థానాలపై విశ్వాసం ఉందని, న్యాయస్థానాల్లో తేల్చుకుంటామని.. మళ్లీ పిలిస్తే విచారణకు వెళ్తానని స్పష్టం చేశారు. రేపటి నుంచి బీఆర్ఎస్ నేతలు ఎక్కడి వారంతా అక్కడ ప్రజాసమస్యలపై ప్రస్తావిస్తూ ముందుకు వెళ్దామని కేటీఆర్ పిలుపునిచ్చారు.

కృష్ణవేణి పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు

రాజన్న సిరిసిల్ల, జనవరి 9:(నేటినిజం ప్రతినిధి): వేముల పట్టణంలోని కృష్ణవేణి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ లో గురువారం సంక్రాంతి ముందస్తు వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్కూల్ పిల్లలు సాంప్రదాయ దుస్తులను ధరించి సంక్రాంతిని ఎలా జరుపుకుంటారో కళ్లకు కట్టినట్టుగా చూపించారు. ఈ కార్యక్రమానికి డైరెక్టర్ సన్నిధి వెంకట కృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని, అందరూ భోగభాగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో పెద్ద పిల్లలు రంగోలిలో పాల్గొనగా, మగ పిల్లలు కైట్స్ ఫెస్ట్ లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం పట్ల డైరెక్టర్ ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేశారు. ప్రిన్సిపల్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, పిల్లలు వారి తల్లిదండ్రులు ఈ కార్యక్రమం పట్ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

సంక్రాంతి పండుగకు ఉరెళ్తున్నారా..

-రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్

హైదరాబాద్, జనవరి 9: సంక్రాంతి పండుగకు ఊరికి వెళున్నారా.. తస్మాత్ జాగ్రత్త అని, కొన్ని ముఖ్యమైన జాగ్రత్తలు తీసుకోవాలని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ అన్నారు. ఎట్టి పరిస్థితుల్లో సోషల్ మీడియాలో మీ లొకేషన్, ట్రావెల్స్ ప్లాన్స్, ఎప్పుడు ఎక్కడికి వెళ్తున్నామనే మీ అప్డేట్స్ పెట్టవద్దన్నారు.

స్వీయ రక్షణ కోసం ఇంట్లో సీసీ కెమెరా అమర్చుకోవటం మంచిదని, ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపించినట్లయితే వెంటనే స్థానిక పోలీసులకు, డయల్ 100కి సమాచారం అందించాలన్నారు. సంక్రాంతి పండుగ సెలవులను పురస్కరించుకొని సొంత ప్రాంతాలకు, బంధువుల ఇండ్లకి, విహార యాత్రలకు వెళ్లే ఆయా గ్రామాల, కాలనీల, అపార్టుమెంట్ వాసులు దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. చోరీల నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టామన్నారు. ఈ సమయంలో రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ప్రజలు పోలీస్ శాఖ వారి సూచనలు పాటిస్తూ సహకరించగలరని తెలిపారు.

ఊరికి వెళ్లాల్సి వస్తే విలువైన బంగారు, వెండి, ఆభరణాలు, డబ్బులు, బ్యాంక్ లాకర్లలో భద్రపర్చుకోవాలన్నారు. లేదంటే మీ ఇంట్లోనే రహస్య ప్రదేశంలో దాచుకోవలన్నారు. బీరువా తాళాలను ఇంట్లో ఉంచరాదని, తమతో పాటే తీసుకెళ్లాలని, సెలవుల్లో బయటికి వెళుతున్నప్పుడు మీ ఇంటికి సెంట్రల్ లాక్ సిస్టమ్ ఉండే తాళం ఏర్పాటు చేసుకోవాలన్నారు. సెక్యూరిటీ అలారం మోషన్ సెన్సర్ ను ఏర్పాటు చేసుకోండం మంచిదన్నారు. తాళం వేసి ఊరికి వెళ్లాల్సి వస్తే తప్పనిసరి స్థానిక పోలీస్టేషన్ లో సమాచారం ఇవ్వండన్నారు.

వివరాలు నమోదు చేసుకొనే వారి ఇళ్లపై నిఘా ఏర్పాటు చేస్తామన్నారు. మీ వాహనాలను ఇంటి ఆవరణలోనే పార్కు చేసుకోవాలని, ద్విచక్ర వాహనాలకు తప్పనిసరిగా చైన్స్ తో లాక్ వెయ్యడం మంచిదన్నారు. నమ్మకమైన వ్యక్తులను మాత్రమే వాచ్ మెన్, సెక్యూరిటీ గార్డ్, సర్వెంట్ గా నియమించుకోవాలని, మీ ఇంట్లో ఆన్ లైన్ లో ఎప్పటికప్పుడు మొబైల్ లో మీ ఇంటిని, పరిసర ప్రాంతాలను లైవ్ లో ప్రత్యేక్షంగా చూసుకోవచ్చన్నారు. సెక్యూరిటీ సర్వేలెన్స్ కు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయని, ఊరికి వెళ్తున్నప్పుడు పక్కింటి వారికి ఇంటి పరిసరాలను గమనించాలని చెప్పాలన్నారు. ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం కనబడకుండా డోర్ కర్టన్ వేయాలని, ఇంట్లో ఏదో ఒక గదిలో లైట్ వేసి ఉంచాలని, ప్రతి ఒక్కరూ ఎలాంటి ఇబ్బంది కలిగినా డయల్ 100కు కాల్ చేయండని తెలిపారు. జిల్లాలోని ప్రజలు పోలీస్ శాఖ వారి సూచనలు పాటిస్తూ సహకరిస్తే చోరీలను నియంత్రించడం సులభమవుతుందని తెలిపారు.

మీ ప్రేమకు సదా రుణపడి ఉంటా.. 50 ఏండ్ల సినీ ప్రస్థానంపై సాయికుమార్

హైదరాబాద్, జనవరి 9:నటుడిగా, డబ్బింగ్ ఆర్టిస్టుగా, టెలివిజన్ ప్రజెంటర్‌గా, నిర్మాతగా దశాబ్దాలుగా నక్సెన్ ఫుల్‌గా ప్రయాణాన్ని కొనసాగిస్తున్న సీనియర్ యాక్టర్లలో ముందు వరుసలో ఉంటాడు సాయికుమార్ (రాజీతినిబీఎజీతీ). కనిపించే మూడు సింహాలు చట్టానికి, న్యాయానికి, ధర్మానికి ప్రతిరూపాలైతే.. కనిపించని ఆ నాలుగో సింహమే రా పోలీస్.. ఈ పాపులర్ డైలాగ్ గుర్తుంది కదా.. పోలీస్ స్టోరీ సినిమాలోనిది.

ఈ డైలాగ్‌ను సాయికుమార్ కాకుండా వేరే యాక్టర్ చెబితే అంతగా పాపులర్ అయ్యేది కాదేమో అంటే అతిశయోక్తి కాదు. ఒక్క డైలాగ్‌తో ఇండస్ట్రీని షేక్ చేశాడు సాయికుమార్. ఈ మల్టీ టాలెంటెడ్ యాక్టర్ ఇండస్ట్రీలో 50 ఏండ్ల (రాజీతినిబీఎజీతీ ఏ50 జవజీతీబ) ప్రయాణాన్ని పూర్తి చేసుకున్నాడు. సాయికుమార్ దేవుడు చేసిన పెళ్లి సినిమాతో చైల్డ్ ఆర్టిస్ట్‌గా సిల్వర్ స్క్రీన్‌పై ఎంట్రీ ఇచ్చాడు. ఈ సినిమా 1975 జనవరి 9న (ఇదే రోజు) రిలీజైంది.

ఈ విషయాన్ని తెలియజేస్తూ అరుదైన జ్ఞాపకాన్ని సినీ ప్రేక్షకులు, అభిమానులు, ఫాలోవర్లతో షేర్ చేసుకున్నాడు సాయికుమార్. ఆ సినిమాలోని స్టిల్‌ను షేర్ చేసుకుంటూ అద్భుతమైన ప్రయాణం మొదలై.. కొనసాగుతోంది.. అందరికీ ధన్యవాదాలు అని సందేశాన్ని పోస్ట్ చేశాడు.

50 సంవత్సరాలు.. నా ప్రయాణంలో భాగమైన సినీ పరిశ్రమలోని ప్రతి ఒక్కరికీ, నా కుటుంబానికి, నా ప్రేక్షకులకు చాలా కృతజ్ఞతలు తెలుపుతున్నాను. మీ అచంచలమైన ప్రేమ, మద్దతుకు నేను సదా రుణపడి ఉంటానని ట్వీట్ చేశాడు సాయికుమార్. కెరీర్‌లో ఉత్తమ విలన్ (సామాన్యుడు)గా, ఉత్తమ సహాయనటుడిగా (ప్రస్తానం) అవార్డులు అందుకోవడంతోపాటు ఎన్నో పురస్కారాలు అందుకున్న సాయికుమార్ మరిన్ని విజయాలు అందుకోవాలని విష్ చేస్తున్నారు అభిమానులు, మూవీ లవర్స్.

ఇంటి వద్ద పార్క్ చేసిన ఆటో చోరీ

హైదరాబాద్, జనవరి 9: ఇంటి వద్ద పార్క్ చేసిన ఆటో చోరీకి గురైన ఘటన మధురానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..ఎల్లారెడ్డిగూడలోని ఆర్బీఐ క్వార్టర్స్ సమీపంలో జి.లక్ష్మి తులసి(40) అనే మహిళ ఫుడ్ క్యాటరింగ్ వ్యాపారం నిర్వహిస్తున్నది. ఎప్పటిలాగే ఫుడ్ క్యాటరింగ్ కోసం ఉపయోగించే తమ ట్రాలీ ఆటోని ఈ నెల 6వ తేదీ రాత్రి ఇంటి ముందు పార్క్ చేశారు. మరుసటి రోజు ఉదయం ఇంటి ముందు పార్క్ చేసిన ఆటో కనిపించకుండా పొయింది. దీంతో చుట్టు పక్కల ప్రాంతాల్లో వెతికినా ఫలితం లేకపోవడంతో బుధవారం రాత్రి మధురానగర్ పోలీసు స్టేషన్‌లో లక్ష్మీతులసి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

తిరుపతి ఘటనలో.. ఇద్దరు సస్పెండ్, మరో ముగ్గురిపై బదిలీ వేటు

తిరుపతి, జనవరి 9:తిరుపతి తొక్కిసలాట ఘటనలో ఇద్దరు అధికారులను సస్పెండ్ చేయగా, మరో ముగ్గురిపై బదిలీ వేటు వేశారు. టొకెన్ పంపిణీ కేంద్రం వద్ద నిర్లక్ష్యంగా విధులు నిర్వహించిన డీఎస్పీ రమణకుమార్, అక్కడి గోశాల ఇన్ ఛార్జి హరినాథ్ రెడ్డిలపై సస్పెండ్ వేటు వేశారు. ఇక తిరుపతి ఎస్పీ సుబ్బారాయుడు, టీటీడీ జేఈఓ గౌతమి, చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ శ్రీధర్ లను బదిలీ చేస్తున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు.తిరుపతిలో ఆయన నేడు మీడియాతో మాట్లాడుతూ? ఈ నిర్ణయాన్ని వెల్లడించారు. అలాగే జరిగిన సంఘటనపై జ్యుడీషియల్ విచారణకు ఆదేశించినట్లు చెప్పారు.

Printed, Published and owned by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana.
Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana.'Editor: **BAISA DEVADAS.**
RNI No.52865/93. E-mail :netinijam93@gmail.com.